


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 184 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 13 మంగళవారం ఆగస్టు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-



## పని ఒత్తిడిలో.... పోలీస్

ఒకప్పుడు సిటీ పోలీసింగ్ కోసం పైరవీలు

ప్రస్తుత పరిస్థితులతో పూర్తిగా మార్పు

ఇప్పుడు హైదరాబాద్ అంటే భయపడుతున్న ఖాకీలు

సమస్యాత్మక ప్రాంతాల్లో 24 గంటలు డ్యూటీలు

బయటకు చెప్పుకోలేక నరకం అనుభవిస్తున్న సిబ్బంది

నగరంలో ఏడు జోన్లు ఉండగా, కొన్నిచోట్ల తీవ్ర పని ఒత్తిడి ఉంటోందంటున్నారు. ముఖ్యంగా సెంట్రల్, వెస్ట్, సౌత్ జోన్లలో స్టేషన్ హౌస్ అఫీసర్ నుంచి కింద స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. క్షణం కూడా ఖాళీ లేకుండా 24 గంటలూ డ్యూటీలు చేయాల్సి వస్తోందని ఆయా ఏరియాల్లో పని చేస్తున్న పోలీసులు వాపోతున్నారు. ఎప్పుడు? ఎక్కడ.. డ్యూటీ వేస్తారో తెలియక తీవ్రంగా సతమతమవుతున్నారని చెబుతున్నారు. వెస్ట్ జోన్‌లో వీఐపీ మూమెంట్ ఎక్కువగా ఉండడంతో ప్రతి చిన్న విషయాన్ని పైస్థాయి అధికారులు భూతద్దంలో పెట్టి చూస్తున్నారని చెబుతున్నారు.

**ఎడిటర్ అనిల్‌కుమార్ ఆగస్టు 12** స్టేట్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ ఉద్యోగం చేయాలంటే సంబరపడే రోజులు మాయమైపోయాంటున్నారు సిటీ పోలీసులు. ఇటీవల కాలంలో పెరిగిన పని ఒత్తిడితో హైదరాబాద్ కమిషనరేట్‌లో పని చేసేందుకు చాలా మంది వెనకడుగు వేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. ఇటీవల సిటీ పోలీసింగ్‌లో వచ్చిన మార్పులతో హైదరాబాద్‌లో పోస్టింగ్ అంటేనే పోలీసులు భయపడిపోతున్నారంటున్నారు. సిటీ పోలీసింగ్ అంటే సవాళ్లతో సహవాసంగా మారుతుండమే ఎక్కువ మంది ఇంట్రెస్ట్ చూపడం లేదని చెబుతున్నారు. శాంతిభద్రతల నిర్వహణతో పాటు కేసుల దర్యాప్తు, గస్తీ విధులు, ప్రముఖుల పర్యటనల్లో బందోబస్తు, సమస్యాత్మక ప్రాంతాల్లో 24 గంటలూ డ్యూటీలు చేయాల్సి రావడంతో సిటీ పోలీసులపై పని ఒత్తిడి బాగా పెరిగిపోతోంది. దీనికి తగ్గట్టు సిబ్బందిని పెంచకపోవడం, పని చేసిన వారిని టార్గెట్ చేస్తూ ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి పెరిగిపోవడంతో చాలామంది పోలీసులు సిటీలో విధులంటేనే జంకుతున్నారని చెబుతున్నారు. ఒకప్పుడు హైదరాబాద్‌లో విధులంటే పోలీసులు పోటాపోటీగా ముందుకు వచ్చే వారని చెబుతున్నారు. సిటీలో పోస్టింగ్ కోసం ఎన్నో పైరవీలు చేసేవారు. కోరుకున్న పోస్టింగ్‌లకు కాసులు కూడా సమర్పించుకునే వారు. కానీ, ప్రస్తుతం పరిస్థితిలో పూర్తిగా మార్పు

మిగతా 2లో



## ఘనంగా జన్మదిన వేడుకలు

పవన్ మోటార్స్ అధినేత కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి జన్మదిన వేడుకలను హైకోర్టు అడ్వకేట్ లీగల్ సెల్ అడ్వకేట్స్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ మోటార్స్ బిజినెస్ హెడ్ రవి మాట్లా డుతూ చంద్ర పవన్ రెడ్డి జనగాం భువనగిరి నల్గొండలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతోపాటు పలువురికి ఆద ర్శంగా నిలుస్తున్నారని తండ్రి బాబాయ్ బాటలో నడుస్తూ అనేక మందికి ఆదర్శంగా ఉన్న చంద్ర పవన్ రెడ్డి ఇంకొంత మందికి జీవనోపాధి కల్పించాలని సంస్థ ఇంకా బాగా అభివృద్ధి చెం దాలని అనేక కుటుంబాలకు ఆసరాగా ఉండాలని తెలిపారు. **అక్షర విజేత నల్గొండ ఆగస్టు 12:**





తొమ్మిది నెలలైనా

## ఒక్క హామీ అమలు కాలేదు

కొన్ని డిపార్ట్‌మెంట్‌ల్లో జీతాలు

ఒకటో తేదీన రావడం లేదు..

15 రోజుల్లో మా భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం:

తెలంగాణ ఉద్యోగుల జేఏసీ



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతుంది.. కానీ ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ మండిపడింది. 15 రోజుల్లో మా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ తేల్చిచెప్పింది.

2

## 24 మంది విద్యార్థులకు అస్వస్థత

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఉడికిఉడకని గుడ్లు, నీళ్లచారు, కచ్చపక్కా అన్నం తినడం వల్లే ఈ సంఘటన జరిగిందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.



2

## సుప్రీంకోర్టులోనూ పాయే.. !

కవితకు ఇక బెయిల్ రానట్టేనా?

మద్యం కుంభకోణం కేసులో కవితకు తాజాగానూ ఊరట దక్కలేదు

**ఢిల్లీ:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తాజాగానూ ఊరట దక్కలేదు. మార్చి 15న ఆమెను ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆమె ఢిల్లీలోని తీహార్ జైలులోనే ఉన్నారు. పలుమార్లు బెయిల్ కోసం దరఖాస్తు చేసినా కోర్టు నిర్ద్వందంగా తిరస్కరించింది. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే ఈడీ ఏడు చార్జిషీట్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు కవిత బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు పలుమార్లు తోసిపుచ్చింది. ఢిల్లీ మద్యం కేసులో తనపై నమోదైన మనీలాండరింగ్ కేసును సవాల్ చేస్తూ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. తనకు బెయిల్ ఇవ్వాలని కోరారు. మార్చి 15న ఆమె అరెస్టు కాగా మార్చి 26 నుంచి ఢిల్లీలోని తీహార్ జైలులోనే ఉన్నారు. కవితపై ఈడీ కేసులతో పాటు సీబీఐ కూడా అవినీతి ఆరోపణలపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. దీంతో కవిత ఈడీ కేసు, సీబీఐ కేసులను ఎదుర్కొంటున్నారు. బెయిల్ కోసం కోర్టు దరఖాస్తు చేసుకున్న ప్రతిసారీ ఈడీ, సీబీఐలు గట్టి వాదనలు వినిపించి కవితకు బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఆమెకు మరోసారి నిరాశ



తప్పలేదు. కాగా ఢిల్లీ మద్యం కేసులో వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కుమారుడు మాగుంట రాఘవ, మరో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడు సోదరుడు శరత్ చంద్రారెడ్డి ప్రస్తుతం బెయిల్ పై ఉన్న సంగతి తెలిసిందే. అయితే మద్యం వ్యవహారంలో ఈడీ, సీబీఐ కేసుల్లో ఎమ్మెల్సీ కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. ప్రతివాదుల వాదనలు వినకుండా మధ్యంతర ఉపశమనం కల్పించలేమని తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతివాదులుగా ఉన్న దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐలకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. తమ పిటిషన్ పై వెంటనే విచారణ

మిగతా 2లో


రుణమాఫీ అందలేదని

## 72 వేల ఫిర్యాదులు

బీఆర్ఎస్ ఘనతను తమదిగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం

అదే తమ నైతిక విజయం

మాజీ మంత్రి హరీశ్‌రావు



రుణమాఫీ అందని రైతుల కోసం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన వాట్సాప్ హెల్ప్ లైన్ సెంటర్‌ను మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీశ్‌రావు పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. వాట్సాప్ హెల్ప్ లైన్ ద్వారా ఇప్పటి వరకు 72 వేల ఫిర్యాదులు వచ్చాయని ఈ సందర్భంగా హరీశ్‌రావు వెల్లడించారు.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

### సుప్రీం కోర్టులోనూ పోయే...!

చేపట్టాలని కవిత తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ న్యాయస్థానాన్ని కోరారు. అయితే ఆగస్టు 20న విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం స్పష్టం చేసింది. ఐదు నెలల నుంచి కవిత జైలులో ఉన్నారని.. ఆమె తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ తెలిపారు. 463 మంది సాక్షులను దర్యాప్తు సంస్థలు విచారించాయన్నారు. మద్యం కుంభకోణంలో ఆమె పాత్ర ఏమీ లేదన్నారు. అందువల్ల ఆమెకు బెయిల్ ఇవ్వాలని కోరారు. ఇదే కేసులో నిందితులుగా ఉన్నవారికి బెయిల్ ఇచ్చారని ఆయన కోర్టు దృష్టికి తెచ్చారు. అయినప్పటికీ కోర్టు ఆయన వాదనలను తిరస్కరించింది. ఆగస్టు 20న విచారిస్తామని స్పష్టం చేసింది.

### 24 మంది విద్యార్థులకు అస్వస్థత

**బీబీపేట్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఉడికీఉడకని గుడ్లు, నీళ్లచారు, కచ్చపక్కా అన్నం తినడం వల్లే ఈ సంఘటన జరిగిందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేశారు. బాధిత విద్యార్థులను 108 అంబులెన్స్‌లో ఖేడ్ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు.
ఈ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 114 మంది విద్యనభ్యసిస్తున్నారు. కాగా సోమవారం 92 మంది విద్యార్థులు హాజరు కాగా మధ్యాహ్నాం భోజనం తిని 24 మంది అస్వస్థతకు గురయ్యారు. బీబీపేట జడ్‌పిహెచ్‌ఎ స్‌లో సోమవారం మధ్యాహ్న భోజనం వికటించి 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.నర్సింగ్‌ను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిసింది. కాగా, ఉడికీ ఉడకని గుడ్లు తినడం వల్లనే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు జిల్లా అధికారులు నిర్ధారించారు.

### వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో కొరియా పెట్టుబడులు

**హైదరాబాద్:** వరంగల్ లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ కంపెనీలు ఆసక్తి వ్యక్తం చేశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుతో ఈమేరకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు గ్లోబల్ కంపెనీల అధినేతలు, బిజినెస్ గ్రూపులతో సమావేశాలు, చర్చలు జరిపారు. ఈక్రమంలోనే కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జరిగిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. టెక్స్‌టైల్ రంగం విస్తృత్తికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతోపాటు ప్రపంచ స్థాయి కంపెనీలకు కూడా అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు సంబంధించిన అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. యంగాన్ కార్పొరేషన్ చైర్మన్ కియాక్ సంగ్ కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సొయంగ్ జూ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వెంట పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు కూడా సమావేశంలో ఉన్నారు.

### 16న హైదరాబాద్‌కు ఉప రాష్ట్రపతి..

హైదరాబాద్ : 16వ తేదీన ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ హైదరాబాద్ పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలో ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష నిర్వహించారు. ఉప రాష్ట్రపతి పర్యటనకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను సీఎస్ ఆదేశించారు. ఉప రాష్ట్రపతి ప్రయాణించే దారుల్లో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని రోడ్లు, భవనాల శాఖకు సీఎస్ సూచించారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని టీజీఎస్పీడీసీఎల్ ఎండీని ఆదేశించారు. అదే విధంగా అగ్నిమాపక శాఖ విభాగం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ ఎండీ ముషారఫ్, ఐ అండ్ పీఆర్ శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

### పని ఒత్తిడిలో పోలీస్...

వచ్చిందంటున్నారు. కోరుకున్న చోట పోస్టింగ్ ఇస్తామంటున్నా? ఎస్ఐలు, సీఐలు మాకొద్దు బాబోయ్ అంటూ దండం పెట్టేస్తున్నారట.. ముఖ్యంగా గత మూడేళ్ల నుంచి ఈ పరిస్థితి ఏర్పడిందంటున్నారు. సిబ్బంది సామర్థ్యం, స్థితిగతులను పట్టించుకోకుండా 24 గంటలూ అందుబాటులో ఉండాలంటూ ఉన్నతాధికారులు ఒత్తిడి చేయడంతో చాలా మంది పోలీసులు మానసికంగా కుంగిపోతున్నారని చెబుతున్నారు. నగరంలో ఏడు జోన్లు ఉండగా, కొన్నిచోట్ల తీవ్ర పని ఒత్తిడి ఉంటోందంటున్నారు. ముఖ్యంగా సెంట్రల్, వెస్ట్, సౌత్ జోన్లలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ నుంచి కింద స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. క్షణం కూడా ఖాళీ లేకుండా 24 గంటలూ డ్యూటీలు చేయాల్సి వస్తోందని ఆయా ఏరియాల్లో పని చేస్తున్న పోలీసులు వాపోతున్నారు. ఎప్పుడు? ఎక్కడ.. డ్యూటీ వేస్తారో తెలియక తీవ్రంగా సతమతమవుతున్నారని చెబుతున్నారు. వెస్ట్ జోన్‌లో వీఐపీ మూమెంట్ ఎక్కువగా ఉండడంతో ప్రతి చిన్న విషయాన్ని పైస్థాయి అధికారులు భూతద్దంలో పెట్టి చూస్తున్నారని చెబుతున్నారు. ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్ట్, డైలీ క్రైమ్ రిపోర్ట్, పెండింగ్ కేసులపై సమీక్షలు అంటూ ఉన్నతాధికారులు ఒత్తిడి పెంచుతుండటం వల్ల క్షేత్రస్థాయి సిబ్బంది చాలా ఇబ్బందులు పడుతున్నారంటున్నారు. ఈ విషయాన్ని బయటకు చెప్పుకోలేక? బాధలు అనుభవించలేక చాలా మంది సిబ్బంది నరకం చూస్తున్నామని చెబుతున్నారు. పని భారం పెరగడం, ఉన్నతాధికారుల ఒత్తిడికి తోడుగా అత్యవసర పరిస్థితుల్లోనూ సెలవు దొరకని పరిస్థితుల్లో హైదరాబాద్ కమిషనరేట్‌లో ఉద్యోగమంటే భయపడే పరిస్థితి ఏర్పడిందంటున్నారు. సిటీలో ఉద్యోగం హాయిగా ఉంటుందని ఏరికోరి మరీ పోస్టింగ్ తెచ్చుకుంటే.. తమ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడిన చందంగా మారిందని కొందరు పోలీసులు ఆవేదన చెందుతున్నారు. స్టేట్‌లో హైదరాబాద్ మినహా ఎక్కడ పోస్టింగ్ ఇచ్చినా వెళ్లిపోతామని తమకు తెలిసిన అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రాధేయపడుతున్నారని చెబుతున్నారు. సిటీలో ప్రజలకు మెరుగైన శాంతి భద్రతలను అందించేందుకు మెగా సిటీ పోలీసింగ్ అమల్లోకి తీసుకొచ్చిన నుంచి పరిస్థితి మరింత ఘోరంగా తయారైందంటున్నారు. గత ఏడాది హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఐదు జోన్లను ఏడుకు విస్తరించారు.. 11 ఏసీపీ డివిజన్లు, 11 కొత్త స్టేషన్లు అందుబాటులోకి తెచ్చారు.. శాంతిభద్రతలు, మహిళా పోలీస్ స్టేషన్లతో కలిసి నగరంలో మొత్తం 78 పోలీసు స్టేషన్లు ఉండగా, అందుకు తగ్గట్టు సిబ్బంది సంఖ్య పెరగలేదు. దీంతో పని ఒత్తిడి ఎక్కువైపోయిందని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పని చేయలేమని భావిస్తూ సిటీలోని కీలకమైన స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు దీర్ఘకాలిక సెలవుకు ప్రయత్నిస్తుండటం పోలీసుశాఖలో హాట్‌టాపిక్‌గా మారింది. ఆ ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు నగరంలోని పోలీసులు అనుభవిస్తున్న ఒత్తిడికి నిదర్శనమని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే పోలీసుశాఖపై ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ చేయాల్సిన అవసరం ఉందంటున్నారు.

## తొమ్మిది నెలలైనా ఒక్క హామీ అమలు కాలేదు

**హైదరాబాద్** : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతుంది.. కానీ ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ మండిపడింది. 15 రోజుల్లో మా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ తేల్చిచెప్పింది. ఇవాళ హైదరాబాద్‌లో అన్ని ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఏర్పడింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. ఇవాళ రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జేఏసీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఆనాడు తెలంగాణ ఉద్యమం కోసం ఏ విధంగా జేఏసీ ఏర్పాటు చేయడం జరిగిందో ఇప్పుడు మళ్లీ అదే విధఃగా జేఏసీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతుంది.. పీఆర్సీ, డీఏ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు.. కానీ దానిపై స్పందన లేనే లేదు. గతంలో రెండు డీఏలు ఇవ్వకుంటేనే ధర్నాలు చేసేవాళ్లం. కానీ ఇప్పుడు నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ వెంటనే అమలు చేయాలి. ఈ విషయాన్ని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా పెట్టింది. హెల్త్ స్కీం వెంటనే అమలు చేయాలి. గత ప్రభుత్వం మాకు కంట్రిబ్యూషన్ కింద హెల్త్ స్కీం చేస్తాం అన్నారు.. జీవో కూడా వచ్చిందని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు గుర్తు చేశారు. ఉద్యోగ సంఘాలతో సమావేశం అవుతామని ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు చెప్పారు. ఇప్పుడు తమ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం, సీఎం సిద్ధంగా లేనట్లు అనిపిస్తుంది. భాగ్యనగర్ సొసైటీ, ఇతర సొసైటీ భూములను మాకు అప్పగించాలని కోరుతున్నాము. 15 రోజుల్లో మా భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం. అన్ని జిల్లాలో తిరిగి అందరిని కలుపుకొని ముందుకు పోతాం. మా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని మాత్రమే మేం కోరుతున్నాం అని పేర్కొన్నారు. ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నారు.. కానీ ఇంకా కొన్ని డిపార్ట్‌మెంట్‌ల్లో జీతాలు ఒకటో తేదీన రావడం లేదు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి. మా న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి. సమస్యలు పరిష్కారం చేయకుంటే మా కార్యాచరణ ప్రకటిస్తాం. మా సమస్యలపై అందరిని కలుస్తాం. గురుకుల పాఠశాలలో సమస్యలు వెంటనే పరిష్కారించాలి. ఉమ్మడి రాష్ట్రంలో మాదిరి ఈ జేఏసీ పని చేస్తోంది అని ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులు పేర్కొన్నారు.

## రుణమాఫీ అందలేదని 72 వేల ఫిర్యాదులు

హైదరాబాద్: రుణమాఫీ అందని రైతుల కోసం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన వాట్సాప్ హెల్ప్ లైన్ సెంటర్‌ను మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ హరీశ్‌రావు పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. వాట్సాప్ హెల్ప్ లైన్ ద్వారా ఇప్పటి వరకు 72 వేల ఫిర్యాదులు వచ్చాయని ఈ సందర్భంగా హరీశ్‌రావు వెల్లడించారు. అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. తెలంగాణ భవన్‌లో సోమవారం బిఆర్‌ఎస్ నాయకులు సత్యవతి రాథోడ్, రావుల చంద్రశేఖర్ రెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, క్రాంతి కిరణ్ తదితరులతో హరీశ్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం కోసం మంత్రులు సన్నాహక సమావేశాల పేరిట నెత్తి మీద నీళ్లు చల్లుకొని పోటీలు పడుతున్నారని పేర్కొన్నారు. కెసిఆర్ నిర్మించిన ఈ ఎత్తిపోతల పథకం క్రెడిట్ కోసం కాంగ్రెస్ నేతలు పోటీ పడుతున్నారని విమర్శించారు. పదేళ్ల బిఆర్‌ఎస్ విజయాలను తమ విజయాలుగా చెప్పుకునేందుకు సర్కార్ ఫీట్లు చేస్తోందని అన్నారు. రిబ్బన్ కటింగ్ చేసే అవకాశం వారికి వచ్చిందని,దాంతో వారే ప్రాజెక్టు కట్టినట్లు కటింగ్ ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లా కరువుని పారదోలాలన్న మహత్తర లక్ష్యంతో కెసిఆర్ సీతారామ చంద్రుల పేరిట ప్రాజెక్టు చేపట్టారని తెలిపారు. ఇతరుల ఘనతను తమదిగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు పరాన్నజీవులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఏడు, ఎనిమిది నెలల్లోనే అన్నీ చేసి సీతారామ ప్రాజెక్టును పూర్తి చేశారా..? అని ప్రశ్నించారు. 30 వేల ఉద్యోగాల తరహాలోనే సీతారామ గురించి చెప్పుకుంటున్నారని ఆక్షేపించారు. సీతారామ విషయంలో నిజాలు చెప్తారన్న నమ్మకం తమకు లేదని పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ విజయాలను కాంగ్రెస్ నేతలు తమవిగా చెప్పుకునే ప్రయత్నం చేయడమే తమ నైతిక విజయమని వ్యాఖ్యానించారు.

### డీటీవో గౌస్‌పాషా అరెస్ట్

**మహబూబాబాద్, ఆగస్టు 12 :** అక్రమాలకు పాల్పడిన మహబూబాబాద్ డీటీవో మహ్మద్ గౌస్‌పాషాతోపాటు డ్రైవర్ ఎలమందల సుబ్బారావు,ప్రైవేట్ వ్యక్తి రాంగోపాల్‌ను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. డీటీవో గౌస్‌పాషాపై వాహనదారులు ఏసీబీ అధికారులకు లేఖ రాశారు. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు.. ఈ ఏడాది మే 28న మహబూబాబాద్‌లోని రవాణా శాఖ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. డ్రైవర్ సుబ్బారావు వద్ద లెక్కల్లో చూపని 61,600 నగదుతోపాటు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో గౌస్‌పాషా పనిచేసినపుడు కుమారుడు మహ్మద్ ఆరీపుద్దీన్, మేనల్లుడు మహ్మద్ మునీర్‌తో కలిసి రూ.2.97లక్షలు లంచం వసూలు చేసినట్టు విచారణలో తేలిం ది. ఇవి కాకుండా మరో రూ.38 వేలు కారు డ్రైవర్ సుబ్బారావు ద్వారా గ్రానైట్, ఏజెంట్లు, వాహనదారుల నుంచి వసూలు చేసి వివిధ బ్యాంకు ఖాతాలకు మళ్లించి డిపాజిట్



చేశా రు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఏ1గా డీటీవో మహ్మద్ గౌస్‌పాషా, ఏ2గా ఎలమందల సుబ్బారావు, ఏ3గా డీటీవో కుమారుడు అరిపుద్దీన్, ఏ4గా గౌస్‌పాషా మేనల్లుడు మహ్మద్ మునీర్, ఏ5గా తణుకు రాంగోపాల్‌పై కేసు నమోదు చేశారు. ఈ నెల 11న గౌస్‌పాషా, సుబ్బారావు, రాంగోపాల్‌లను అరెస్ట్ చేసి సోమవారం వరంగల్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరు పరుచగా, జడ్జి వారిని రిమాండ్‌కు ఆదేశించడంతో పోలీసులు జైలుకు తరలించారు.

## కస్తూర్బా పాఠశాలలో రాత్రివేళలో

# కరెంటు లేక విద్యార్థులు ఇబ్బందులు..!!

**రెండున్నర గంటలసేపు కరెంటు**

**లేకపోయినా పట్టించుకోని ఉపాధ్యాయులు..!!**

**విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తున్న ఎస్ఓ..!!**

**విద్యార్థులు ఎలాంటి అవనీయ సంఘటనలు**

**ఎదురుకోక ముందే జిల్లా అధికారులు స్పందించాలి..!!**

**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా పాఠశాలలో సాయంకాలం 7:00 గంటల నుండి రాత్రి 9:30 నిమిషాల వరకు కరెంటు లేక విద్యార్థులు భయపడుతూ బిక్కు...బిక్కుమంటూ కరెంటు కోసం ఎదురు చూస్తుంటే..?? రాత్రి ఇంచార్జి ఉపాధ్యాయురాలు మాత్రం కస్తూర్బా పాఠశాలలో కరెంటు లేదని తెలిసి కూడా పట్టించుకునే స్థితిలో లేదు.రాత్రి వేళలో ఇన్చార్జ్ ఉన్నటువంటి ఉపాధ్యాయురాలు కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నటువంటి విద్యార్థులను పట్టించుకోకుండా కరెంటు ఊర్లో మొత్తం లేదని విద్యార్థులకు చక్కటి మాటలు చెబుతూ రాత్రి 9:20 నిమిషాల తర్వాత





చూసుకొని కస్తూర్బా పాఠశాలలోనే కరెంటు లేదని ఎస్ఓకు సమాచారం ఇవ్వడం జరిగింది. ఇంత నిర్లక్ష్యంగా వహిస్తున్న ఉపాధ్యాయులపై ఎస్ఓ ఎందుకు కఠినమైన చర్య తీసుకోవట్లేదని పిల్లల తల్లిదండ్రులు,గ్రామ ప్రజల ఆగ్రహం చెందుతున్నారు. రాత్రి వేళల్లో కరెంటు లేక విద్యార్థులు భయపడుతూ పాఠశాలలో ఉండాల్సివస్తుంది. ఇది ఇలా ఉండగా రాత్రి వేళల్లో దోమలు అధికంగా కుట్టడం మొదలుపెట్టాయి.ఈ దోమల వల్ల మలేరియా,టైఫాయిడ్,డెంగీ లాంటి ప్రమాదకరమైన జ్వరాలు విద్యార్థులకు వస్తే విద్యార్థుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నసీయమైంది..?? కాబట్టి కస్తూర్బా పాఠశాలలో వారానికి ఒకసారి రాత్రి వేళల్లో కరెంటు ఉండడం లేదని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో కరెంటు లేకపోతే విద్యార్థులకు ఏమైనా విషపురుగులు కదుస్తే పిల్లల పరిస్థితి ఏంటి అని తల్లిదండ్రులు భయాందోళనకు గురి అవుతున్నారు.నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి కస్తూర్బా పాఠశాల ఎస్ఓపై,ఉపాధ్యాయులపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఎలాంటి అవనీయ సంఘటనలు విద్యార్థులు ఎదుర్కోకముందే కఠినమైన చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

---

## సర్ధర్ సర్వాయి పాపన్న జయంతిని

# ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**ట్యాంక్ బండ్ పై సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలి**

**అక్షర విజేత, కొమురవెల్లి:** సర్ధర్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరుపలని, అదే రోజు ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కొమురవెల్లి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ మండలాధ్యక్షుడు మెర్గు కృష్ణ గౌడ్ అన్నారు. సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ట్యాంక్ బండ్ పై విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తున్నందుకు వారికి ధన్యవాదములు తెలియజేస్తూ 2024 ఆగస్టు 18 తారీకున జరగబోయే బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో పాపన్న జయంతి ఘనంగా జరుపుకోవాలని, అలాగే ప్రభుత్వం కూడా అధికారికంగా జరపాలని కోరుతున్నాం అలాగే కొమురవెల్లి మండలంలోని ప్రతి గౌడ కులస్తులు బహుజన నాయకులు అందరూ కలిసి పాపన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునియ్యడం జరిగింది. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసిన గౌడ కులస్తులకు సేఫ్టీమోకులు, ప్రతి గ్రామంలో తాటి చెట్టు ఎక్కే ప్రతి గౌడ్లకి ప్రతి ఒక్కరికి ఈ సేఫ్టీ మొకు ఇవ్వాలనిప్రభుత్వన్ని కోరరు. ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై పడి



చనిపోయిన వారికి వెంటనే పది లక్షలు ఎక్షగ్రెషియా ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ముకుదెబ్బ అధ్యక్షులు పచిమడ్ల స్వామి గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నరసింహులు గౌడ్, జిల్లా కార్యదర్శి కోయడ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బూడిగే గురవయ్య గౌడ్, కోశాధికారి ముత్యం విజయ్ కుమార్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు రమేష్ గౌడ్, మండల నాయకులు ముత్యం పర్శరాములు గౌడ్, రమేష్ గౌడ్, అంజయ్య గౌడ్, మల్లేశం గౌడ్, బిక్షపతి గౌడ్, ఉప్పలయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరసింహులు గౌడ్, కృష్ణ గౌడ్, సత్తయ్య గౌడ్, అన్ని గ్రామాల గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## స్వతంత్ర దినోత్సవం సందర్భంగా

# "హర్ ఘర్ తిరంగ" అభియాన్

**అక్షర విజేత గద్వాల్ టౌన్** భారతీయ జనతాపార్టీ, అయిజ పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో,అయిజ మున్సిపాలిటీ పరిధిలోని పాత పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహం చుట్టూ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ పరిశుభ్రంగా ఉంచి, నీటితో విగ్రహాలను కడగటం జరిగింది.అలాగే మహాత్మా గాంధీ విగ్రహానికి మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో ఉంచుటకు చాలా శ్రమిస్తున్నారు.ఇందులో భాగంగా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడం, బానిసత్వం యొక్క ప్రతి ఆలోచన నుండి విముక్తి కలిగించటం, వారసత్వం పట్ల గర్వం, ఐక్యత మరియు పౌర కర్తవ్యంలను బలపరచడం వంటి, ఈ ఐదు సూత్రాల ప్రాముఖ్యతను తెలియపరిచారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మేడికొండ బీమ్ సేనరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి జి.వెంకటేష్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, సీనియర్ కార్యకర్త లక్ష్మణాచారి మరియు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.



---

## కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో వనమహోత్సవ కార్యక్రమం

**అక్షర విజేత, కొమురవెల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమములో భాగంగా సోమవారం రోజు శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయం కొమురవెల్లి లో మొక్కలను దేవాలయము తరుపున నాటడము జరిగినది. ఈ కార్యక్రమములో ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సురేందర్ మరియు శ్రీరాములు, పర్యవేక్షకులు విద్యుత్ విభాగం ఏఈ భాస్కరరావు, సివిల్ ఏఈ సతీష్, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## సిసిఎస్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. అంజయ్య

**అక్షర విజేత సిద్దిపేట**సిసిఎస్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. అంజయ్య, తదానంతరం సోమవారం రోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్



డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.,ని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, దొంగతనాల కేసుల చేదనకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై గతంలో దొంగతనాలు చేసిన వ్యక్తులపై వారి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలోకి ఎవరైనా కొత్త గ్యాంగులు వచ్చే అవకాశం ఉంటే ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగు ఉన్న ప్రాపర్టీ కేసులను ఛేదించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు.

## పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయి

**పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి.**

**నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలి.**

**అక్షర విజేత సిద్దిపేట**హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా పదోన్నతులు పొందిన కే సుభాష్ ఏఎస్ఐ ని అభినందించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.ఈ కార్యక్రమం లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు, పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు, హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా ప్రమోషన్ రావడంతో ఆనందం వ్యక్తం చేసి ఉన్నత అధికారులకు ధన్యవాదలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

అక్షర విజేత గద్వాల్ టౌన్ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ అయిజ పట్టణ కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం నందు కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయుడు అలంపూర్ నియోజకవర్గ సభ్యులు హాజరై ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణి లక్ష్మి%ఽ% షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు,ఇట్టి కార్యక్రమంలో లిఅయిజ మున్సిపాలిటీ చైర్మన్ చిన్న దేవన్న,వైస్ చైర్మన్ మాల నరసింహులు, కౌన్సిలర్లు సీఎం సురేష్,దేవరాజు, పూజారి వెంకటేష్, రాణెమ్మ, శశికళ,నాగమ్మ,.సింగిల్ విండో డైరెక్టర్లు, మరియు ప్రజాప్రతినిధులు, ఐజ మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మాజీ మాజీ సర్పంచ్లు,మాజీ ఉప సర్పంచ్లు వార్డు మెంబర్స్ మొదలగు వివిధ పదవిలో ఉన్న ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పలు శుభ కార్యక్రమాలలో పాల్గొన్న ధరూర్ మాజీ జెడ్పీటిసి పద్మావెంకటేశ్వర్ రెడ్డి



అక్షర విజేత గద్వాల్ టౌన్ గద్వాల నియోజకవర్గంలో పలు వివాహశుభ కార్యక్రమాలలో పాల్గొన్న ధరూర్ మాజీ జెడ్పీటిసి పద్మావెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా పలు గృహప్రవేశ వేడుకలలో వారు పాల్గొన్నారు.

# హిటర్ చంకలో పెట్టుకొని స్విచ్ ఆన్ మృతి

పరధ్యానం,పనిఒత్తిడిప్రాణాపాయం

అక్షర విజేత ఖమ్మం టౌన్ :-ఖమ్మం నగరం లోని కాల్వ ఒడ్డు



ఆంజనేయ స్వామి ఆలయం ఎదురుగా దేవపూడి మహేష్ బాబు (40)కొబ్బరికాయల వ్యాపారం చేస్తుంటాడు. ఆదివారం రాత్రి ఇంట్లో పెంపుడు కుక్క కి స్నానం చేయించేందుకు వాటర్ హిటర్ రెడీ చేసాడు. ఈలోగా ఫోన్ రావడం తో హిటర్ ను చంకలో పెట్టుకొని ఫోన్ మాట్లాడుతూ, స్విచ్ ఆన్ చేసాడు, కరెంటు షాక్ తో చనిపోయారు.అక్కడ కుటుంబ సభ్యుల రోదన ల తో చూపారుల కు కంఠతడి తెప్పిస్తున్నాయి. ఇంకా వివరాలు తెలియాల్సివుంది.

# ఢిల్లీలో స్వాతంత్ర వేడుకలకు సిద్దిపేట వాలంటీర్

అక్షర విజేత సిద్దిపేటసిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ సోమరాపు భాను ఢిల్లీలో జరిగే 15వ స్వాతంత్ర వేడుకలకు వాలంటీర్ గా ఎంపికయ్యాడు.



ఈ కార్యక్రమం లో సోమవారం కళాశాల ప్రిన్సిపల్ డా. జి. సునీత మాట్లాడుతూ.. తమ విద్యార్థి వాలంటీర్ గా ఎంపిక కళాశాల కీర్తిని మరింతగా పెంచుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్. భాను, ప్రోగ్రాం అధికారులు అభినందిచారు.

# కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ సమీక్ష సమావేశం

పిల్లల, మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి

హాట్స్పాట్స్ వద్ద కంప్లైంట్ బాక్సు ఏర్పాటు చేయాలి.



అక్షర విజేత సిద్దిపేటమహిళలను పిల్లలను కావాలని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి . ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ షీ టీమ్, భరోసా, స్నేహిత, సిబ్బంది అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. గుర్తించిన ఈవిటీజింగ్ తదితర కార్యక్రమాలు జరిగే గుర్తించిన హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రతిరోజు స్కూల్లో కాలేజీలు తదితర ప్రాంతాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హాట్స్పాట్ పరిసర ప్రాంతాలలో షీటీమ్ కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని మహిళా ఇన్స్పెక్టర్ దుర్గా కు సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, స్కూల్లో కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీ టీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.మైనర్ అబ్బాయిలు అమ్మాయిలు కనబడితే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. కౌన్సిలింగ్ నిర్వహించే సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం హాట్స్పాట్ వద్ద విసిబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలని కమిషనర్ నో సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీ టీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్ సిబ్బంది, మహిళ స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# బౌద్ధ స్థూపాన్ని ప్రఖ్యాత పర్యాటక కేంద్రంగా మారుద్దాం

ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

డిప్యూటీ సీఎం, మంత్రులతో కలిసి పరిశీలన

అక్షర విజేత నేలకొండపల్లి నేలకొండపల్లి: క్రీ.శ. ఒకటో శతాబ్ద కాలానికి చెందిన నేలకొండపల్లి వద్ద గల బౌద్ధ క్షేత్రాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుదామని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్ తో కలిసి బౌద్ధ స్తూపం చుట్టూ తిరిగి.. అక్కడి పరిసరాల్లో కలియతిరిగి పరిశీలించారు. ఆర్కియాలజీ డిప్యూటీ డైరెక్టర్, అధికారుల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్నారు. పర్యాటకులను, బౌద్ధ భిక్షువులను ఆకట్టుకునేలా అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని, అందుకు అనుగుణంగా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాల్సి ఉందని అన్నారు. ఇక్కడి స్థూపం దక్షిణ భారతదేశంలోనే అతి పెద్దది కావడం విశేషమని, శతాబ్దాల చరిత్ర కలిగిన దీని ఆనవాళ్లు పదిలంగా ఉండేలా పనులకు ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ క్షేత్రం వెంట ఉన్న చెరువులో బోటింగ్ ఏర్పాటు చేసి.. సందర్శకులు, పర్యాటకులను ఆకట్టుకోవచ్చని అన్నారు. ఉప ముఖ్యమంత్రి, ఇద్దరు మంత్రులు, ఎంపీ స్వయంగా ఈ ప్రాంతానికి వచ్చి.. పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తామని అభయం ఇవ్వడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

భక్త రామదాసు గృహ సందర్శన

తెలుగు వాగ్గేయకార ఆద్యులు, భద్రాచల శ్రీ సీతారామ దేవస్థానం నిర్మించిన భక్త రామదాసు(కంచర్ల గోపన్న) నాలుగు శతాబ్దాల కిందట జీవించిన నేలకొండపల్లిలోని ఆయన స్వగృహాన్ని, పక్కనే నిర్మాణంలో ఉన్న నూతన ధ్యాన మందిరాన్ని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సందర్శించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు లతో కలిసి అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. భక్త రామదాసు వినియోగించిన బావిని స్వయంగా పరిశీలించారు. అప్పటి విశేషాలను అర్చకులు, స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో.. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, కొప్పుల చంద్రశేఖర్ రావు, వెన్నపూసల సీతారాములు, బొడ్డు బొందయ్య, నాగేశ్వరరావు, చిత్తూరి అచ్చయ్య, మామిడి వెంకన్న, వేగినీటి లక్ష్మీ నరసయ్య, బచ్చలకూరి నాగరాజు, మైసా శంకర్, షేక్ మదర్ సాహెబ్, అంజిని, బోయిన వేణు, సీత, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయండి

అక్షర విజేత నేలకొండపల్లి ఎమ్మెల్యే రాందాస్ నాయక్,డిసిసి అధ్యక్షులు దుర్గ ప్రసాద్,గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుఈ నెల 15న సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభ స్థలం ను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరిశీలించారు.. ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్మాణంలో ఉన్న సీతారాం ప్రాజెక్టు మూడు పంపు హౌస్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని, అనంతరం వైరా సభలో మూడో విడవ రుణమాఫీ పై స్పష్టమైన ప్రకటన చేస్తారని స్పష్టం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,రుణమాఫీ సంబరాలు జరుగుతాయి అని అన్నారు,ఆగస్టు 15 రైతు దినోత్సవం జరుపుకోబోతున్నామని తెలిపారు,సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు పాల్గొంటారని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు,రాష్ట్ర విత్తనాభి వృద్ధి శాఖ చైర్మన్ అన్వేష్ రెడ్డి,నూతి సత్యనారాయణ,రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర రావు,బోర్రా రాజశేఖర్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,హరినాద్ బాబు, తదితరులు పాల్గొన్నారు..



# ఏ.ఐ.ఎస్.ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో**మహబూబ్ నగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా యందు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి అటువంటి పాలమూరు యూనివర్సిట ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు గా గాలేన్న జెండాను ఆవిష్కరించినరు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్రం రాకపూర్వమే దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం గా లక్నో మహానగరంలో భగత్ సింగ్. రాజ్ గురు.సుకుదేవ్. ఆజాదుల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబ్రుద్దీన్ బాస్. ప్రేమ్ నారాయణ భార్గవ్ నాయకత్వాన 1936 ఆగస్టు 12న ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆవిర్భవించింది బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిస చేర నుంచి మాతృభూమి విముక్తి కై సాగిన వీరోచిత స్వాతంత్ర ఉద్యమంలో పోత్తిళ్లలోనే పిడికిలి బిగించి స్వాతంత్రం మా జన్మ హక్కు అని మా అంతం చూసినా స్వాతంత్రోద్యమ పంతం వీడమంటూ నినదించి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని భరతమాత బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థులు విప్లవ కిశోరుల బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశంలోనే ఏకైక మొనగాడి సంఘం ఏ.ఐ.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘం అని ఈ సంఘం ద్వారా పోరాటాలు త్యాగాలే ధ్యేయంగా స్వాతంత్రానంతరం విద్యార్థి విద్యా పరిరక్షణకై శాస్త్రీయ విద్యా. కామన్ విద్యా విధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 88 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు గల్లి నుండి ఢిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలు ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారే ధ్యేయంగా చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినదించి తెలంగాణ రైతాంగ పోరాటంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటాలు 18 సంవత్సరాలకే ఓటు హక్కు ఉద్యమం మలిదశ తెలంగాణ పోరాటంలో హాస్టల్లో సమస్యలపై



విద్యా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకుల సమస్యలపై పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలను సాధించింది ఏ.ఐ.ఎస్.ఎఫ్అని భవిష్యత్తులో మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నటువంటి గవర్నమెంట్ హాస్టల్స్ . సాంఘిక సంక్షేమ హాస్టల్స్. గాని అలాగే గవర్నమెంట్ స్కూల్స్ . గవర్నమెంట్ కాలేజీల్లోడిగ్రీ కళాశాలల్లో గాని మౌలిక వసతులతో పాటు బోధనా సిబ్బందిని నియమించకపోతే ప్రై వేటు పాఠశాలల్లో కళాశాలలో ఫీజుల నియంత్రణ ప్రభుత్వం విస్మరిస్తే ఖచ్చితంగా భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు డి. రాము ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే. లక్ష్మణ్, రాజు జిల్లా నాయకులు శేఖర్. మధు. రమేష్, అశోక్, శంకర్, నాగేంద్ర, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### హర్ ఘర్ తిరంగ అభియాన్ లో భాగంగా

# ఘనంగా జాతీయ జెండా ర్యాలీ..

**అక్షర విజేత గద్వాల్ టౌన్** ఆజాదిక అమృత్ మహెూత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగ" అభియాన్ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో ఆలంపూర్ చౌరస్తాలో విద్యార్థులు, యువకులలు భారీ ర్యాలీ మరియు జాతీయ గీతాలలాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో భారతదేశం ఆర్థిక వ్యవస్థ సుభీక్షంగా, సురక్షితంగా లిఅత్యంత పటిష్టమైన రక్షణ వ్యవస్థను కలిగి ఉందని నరేంద్ర మోడీ భారతదేశాన్ని లి విశ్వగురుస్థానంలో ఉంచుటకు నిరంతరం శ్రమిస్తున్నారని, ఇందులో భాగంగా అభివృద్ధి చెందిన దేశాల్లో భారతదేశం గతంలో 11వ స్థానంలో ఉండేదని గత 10 ఏళ్ల మోడీ సమర్థవంతమైన పాలనలో ఇప్పుడు 5వ స్థానానికి చేరుకుందని, ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో పౌరుల ప్రథమిక రక్షణ అత్యంత ఆందోళనకరంగా ఉన్నా భారతదేశంలో అత్యంత పటిష్టమైన రక్షణ వ్యవస్థ ఉందని, దేశపౌరులకు గృహనిర్మాణం, ఉద్యోగ,ఉపాధి అవకాశాలతో పాటు అవసరమైన అన్ని రకాల మౌళిక సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఇలాంటి సమయంలో 75 ఏళ్ళ భారత స్వాతంత్ర్య మహెూత్సవాలు ఘనంగా నిర్వహించుకోవలని, ప్రతి ఇంటిపై గర్వంగా జాతీయ జెండాను ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాజగోపాల్, ఉండవెల్లి బీజేపీ మండల అధ్యక్షుడు పిడుగు వెంకటేష్, ఉండవెల్లి బి జె వై ఎం అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వర్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, నాగేశ్వరెడ్డి, గుర్నాత్ రెడ్డి పార్టీ నాయకులు విజయ్, లక్ష్మణ్ గౌడ్, బోయ వెంకటేష్, విశ్వశాంతి విద్యాసంస్థల విద్యార్థులు, టీచర్లు మరియు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఫైలేరియా వ్యాధి నుండి

# విముక్తి కలిగించాలి:బైండ్ల కుమార్

**అక్షర విజేత పటాన్చెరువు** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలో అంబేద్కర్ కాలనీ హరిజన్ చేరి ప్రాథమిక పాఠశాలలోజాతీయ ఫైలేరియా మరియు నులిపురుగుల నిర్మాణ ఉచిత మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ మాజీ జిహెచ్ఎంసి వార్డ్ కమిటీ మెంబర్ బైండ్ల రేణుక కుమార్ పాల్గొనడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ ఈ వ్యాధి వు చిరీ రియా బాం క్రే ఫ్టె అనే సూక్ష్మ క్రిమి ద్వారా వస్తుంది ఇంటి పరిసరాలలో ఉన్న మురుగు నీటిలో గుడ్లు పెట్టి వృద్ధి చెందే క్యూలెక్స్ దోమ ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో శుభ్రంగా ఉంచుకోవాలీ, ఈ వ్యాధి లక్షణాలు తరచూ వచ్చేజ్వరం విరోచనాలు పైడా సోయి లింప్ ప్రసరణ



ఆగిపోయి కాళ్లు చేతులు వాపు రావడం మరియు చర్మం పై పుండ్లు నీరు కారడం దురద పెట్టడం చర్మం పై పుండ్లు గజ్జల్లో చంకల్లో బిళ్ళలు లాంటి లక్షణాలు కనిపిస్తా ఉంటాయి ఒకవేళ ఈ వ్యాధి వస్తే కోలుకోవడం చాలా కష్టం కాబట్టి ప్రజలందరూ ప్రభుత్వం ఇచ్చే డి ఈ సి హాల్బెండజోల్ మరియు ఐవార్ మెక్టిన్ సూక్ష్మ ఫలేరియాను నశింప చేస్తుంది ఈ మూడింటిని కలిపి ఇవ్వడం ద్వారా పెరిగిన క్రిముల మీద ప్రభావం ఉంటుంది సంక్రమిత వ్యక్తితో రోగా అభివృద్ధిని నిరోధించేందుకు రానున్న పరాన్న జీవులను నశింపచేస్తాయి కాబట్టి ప్రతి ఒక్కరు ఈ ఒక్క మాత్రలను తీసుకోవాలని వారు కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు బిఆర్ఎస్ నాయకుల మద్దతు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపల్ కార్యలయంలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మీకులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంనాటికి 19 వ రోజకు చేరుకుంది. సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కార్మీకులకు మద్దతు తెలుపుతూ సమ్మెలో పాల్గొని మాట్లాడారు. చాలీ చాలని వేతనాలకు పని చేసిన కార్మీకులకు రావలసిన 3 నెలల వేతనాలు, ఐదు సంవత్సరాల పీఎఫ్ ను వెంటనే చెల్లించాలనికార్మీకులు డిమాండ్ చేసారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నేత బాసు హనుమంతు నాయుడు



**అక్షర విజేత గద్వాల్ టౌన్** హైదరాబాద్ లోని మొహిన బాద్ రోడ్డు లో ఉస్తవాస్ ద హవేలి కళ్యాణ వేదిక నందు అయిజ మెడికల్ తిరుమల్ రెడ్డి కుమారుడు పి.శరత్ చంద్రారెడ్డి వెడ్స్ పి.హర్షిత వివాహానికి హాజరై,నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాయకులు అంగడి బసవరాజు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

### అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**అక్షర విజేత పటాన్చెరువు**కాలనీలలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అధికారులను ఆదేశించారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని నరేంద్ర కాలనీలో రహదారులను,పిఎన్ఆర్ కాలనీ, సాయి అంబికా కాలనీలలో చేపడుతున్న మంచినీటి పైపులైన్లు, పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు అయినప్పుడే వాటికి సార్థకత చేకూరుతుందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ డీజిఎం చంద్రశేఖర్, కౌన్సిలర్ కృష్ణ, అమీన్పూర్ మున్సిపల్ %రాజు% ప్రవీణ్,కొ అప్షన్ సబ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి,కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత

## నిరు పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు పంపిణీ



**అక్షర విజేత బచ్చన్నపేట :**బచ్చన్నపేట మండలం లో 62 మంది నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్క్ లను ఎంఎల్ఏ పల్లా రాజేశ్వరెడ్డి చేతులా మీదుగా పంపిణీ చేయడం జరిగింది. చెక్కు తీసుకున్న నిరుపేదల అందరు సంతోషం తో ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఎంఎల్ఏ గారు అర్హులు ఎవరైనా సిఎం రిలీఫ్ ఫండ్ ని ఉపోయిగించుకోవాలి అని తెలియదజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బారస నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## మానవత్వాన్ని చాటిన సిద్దిపేట ఏఆర్ కానిస్టేబుల్ శంకర్



**అక్షర విజేత సిద్దిపేట**దుబ్బాక పట్టణానికి చెందిన మహిళ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో ఎ పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఏఆర్ కానిస్టేబుల్ శంకర్, వెంటనే స్పందించి సిద్దిపేట ఎన్ ఎస్ వి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చికిత్స ఆమె యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సంవత్సరం సోమవారం రోజు వరకు ఆసుపత్రిలో చికిత్స అత్యవసర పరిస్థితుల్లో పొందుతున్న వ్యక్తులకు,పోలీస్ అధికారులు సిబ్బంది కలసి 122 మంది రక్తదానం చేయడం జరిగింది.

## దుబ్బాక ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎంపీ రఘునందన్



**అక్షర విజేత సిద్దిపేట**సిద్ధిపేట జిల్లా దుబ్బాకలోని 100 పడకల ఆసుపత్రిని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చిన రోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో రోగుల సంఖ్యం పెరగడం బాధకరమని, సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లకు సూచించారు. రోగులకు అందుబాటులో ఉండి సరైన వైద్యం అందించాలన్నారు. ఆస్పత్రిలో సిబ్బంది, తదితర సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

**అక్షర విజేత గద్వాల్ టౌన్**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకు అనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, వ్యవసాయ, స్త్రీ శిశు సంక్షేమం, తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు.





అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారీగా ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, ఆర్డిఓ రాంచందర్, అడిషనల్ ఎస్పీ గుణశేఖర్, ఏఓ వీరభద్రప్ప, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట యోధుడు సుభాష్ చంద్రబోస్

### కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్

**అక్షర విజేత నర్సంపేట**భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలోఎన్నో వేల మంది స్వాతంత్ర సమర యోధుల పోరాట ప్రాణత్యాగాలా ఫలితమే మన ఈ స్వేచ్ఛ జీవితంబీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు పట్టణ కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్ అన్నారునేతాజీ సుభాష్ చంద్రబోస్ (జనవరి 23, 1897) జన్మించినారు భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాట యోధుడు అని బిరుదు సుభాష్ చంద్రబోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడు. ఇతని మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలిపోయింది.దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులు సుభాష్ చంద్రబోస్ విగ్రహాల పరిసరాల ప్రాంతాలను శుభ్రం చేసి ఆ మహనీయుల విగ్రహాలకు పాలతో శుద్ధి చేసి పూల మాలల తో నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు, వరంగల్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు బానోత్ వీరన్న, కౌన్సిలర్ బోడ గోల్య నాయక్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, గూడూరు సందీప్, వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా కో కన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు పొదిల్ల రామచందర్, నూనె రంజిత్, రామగిరి యాదగిరి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి ఠాకూర్ శివాంజన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు,



# ఇంటింటిపై జెండా ఎగరాలే

### జాతీయ సమైక్యతను చాటాలి డీకే అరుణ

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో** ఇంటింటి పై మువ్వన్నెల జెండా ఎగురియ్యాలి.. భారత జాతి సమైక్యతను చాట్టాలని పిలుపు నిచ్చారు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ.బీజేపీ కేంద్ర కార్యవర్గం పిలుపు మేరకు సోమవారం మహబూబ్ నగర్ లో మహిళలు మోర్చా, యువమోర్చాల ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తీరంగా ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. విద్యార్థులు, మహిళా, యువ మోర్చా నాయకులతో కలిసి ర్యాలీలో పాదం కలిపారు.దేశం మీదకు దేశం యుద్ధం.బంగ్లాదేశ్ వంటి పలు దేశాల్లో గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో భారతీయులు గర్వపడాలన్నారు. ప్రధాని మోదీ పాలనలో ఈ దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నామని చాటి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రతి పౌరుడు భరత జాతి సమైక్యతను కాపాడుతూ భావి తరాలలో దేశ భక్తి స్ఫూర్తిని నింపాల్సిన అవసరం ఉందన్నారు.హర్ ఘర్ తిరంగా ర్యాలీ సాగిందిలా.బీజేపీ యువమోర్చ, మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఎన్టీఆర్ స్టేడియం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు సాగింది ఈ ర్యాలీని ప్రారంభించిన అరుణమ్మ బిజెపు ముఖ్య నాయకులు,పాఠశాల, కళాశాలల విద్యార్థులు, మహిళా, యువమోర్చ నాయకులు కార్యకర్తలతో కలిసి ముందుకు సాగారు.





## ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కాపర్ వైరు చోరీ.

**అక్షర విజేత గజ్వేల్:** జగదేవ్ పూర్ మండల పరిధిలోని పలుగుగడ్డ గ్రామంలో గుర్తుతెలియని దుండగులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ధ్వంసం చేసి, కాపర్ వైర్లు చోరీ చేసిన ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు కథన ప్రకారం గ్రామానికి చెందిన చెక్కల ఉప్పలయ్య చెక్కల లచ్చయ్య చెక్కల రాజమల్లు కుక్కల ఐలయ్య కుక్కల రవి కలిసి పొలంలో కొందరు రైతులతో కలిసి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసుకొని తోట పనులు, వరి పంట సాగు చేస్తున్నారు, గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్ఫార్మర్ ను ధ్వంసం చేసి కాపారి వైరును చోరీ చేశారు,వైరు విలువ రూ. లక్ష వరకు ఉంటుందని విద్యుత్ అధికారులు తెలిపారు. కాగా కీలక సమయంలో వరి నాట్లకు కూరగాయల తోట పంటలకు నీరు పెట్టవలసి ఉండగా దుండగులు కాపర్ వైర్లు ఎత్తుకెళ్లడంతో బాధిత రైతులు లబోధిబోమంటున్నారు.రైతులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. కాపర్ వైరు చొరికి పాల్పడిన దుండగులను కనిపెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## మంత్రి జూపల్లి ని సత్కరించిన ఖమ్మం సాంస్కృతిక సారధి కళాకారులు

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** పర్యాటక మరియు సాంస్కృతిక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఖమ్మం జిల్లా



పర్యటనలో భాగంగా పిఆర్సి పెరిగిన సందర్భంగా రెండు నెలల జీతం సారధి కళాకారులకు అందించిన సందర్భంగా ఖమ్మం జిల్లా సాంస్కృతిక సారధి కళాకారులు జూపల్లి ని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది అనంతరం మనకు రావాల్సిన బకాయిల గురించి అడిగినారు వివరాలు మంత్రి కి తెలియజేసినాము అవి కూడా మీకు త్వరలోనే వచ్చే విధముగా ఏర్పాటు చేస్తామని చెప్పినారు.. మంత్రి జూపల్లి ని సత్కరించి బొకే అందించిన ఖమ్మం సారధికళాకారులు... కాల్వకట్ల జాన్ మిమిక్రీ సుధాకర్ రావు పంకాల అజయ్ మాచర్ల కృష్ణ బంక భద్రయ్య కొమ్ము రమేష్.

## ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి'



**అక్షర విజేత సిద్దిపేట**సిద్దిపేట సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుంది. ప్రజలు వివిధ గ్రామాల నుంచి వచ్చి తమ సమస్యల పరిష్కారానికై అర్జీలను సమర్పిస్తున్నారు. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలసి అర్జీలను స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## స్టేట్ ఫుట్బాల్ టోర్నీలో పెబ్బేరు నివాసి

**జట్టులో కీలక పాత్రపై అభినందంనల పర్వం**

**అక్షర విజేత,పెబ్బేరు:**తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ జూనియర్ బాయ్స్ నేషనల్ టోర్నమెంట్లో ఘన విజయం సాధించడం జరిగింది.ఈ టోర్నమెంట్లో వనపర్తి ఫుట్బాల్ అసోసియేషన్ మరియు కేఎల్ఆర్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుడైనటువంటి పరమేశ్వర్ అత్యంత ప్రతిభ కనబరిచి తెలంగాణ జట్టు ముందంజలో ఉండడానికి ప్రధాన కారకుడై,తెలంగాణ జట్టు ప్రథమ స్థానం రావడానికి పరమేశ్వర్ ఎంతో కీలకపాత్ర పోషించినందుకుగాను వనపర్తి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ కుమార్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతి,ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి,ట్రెజరర్,ఆఫీసర్ మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఖమ్మం ఖ్యాతిని నిలిపేలా పర్యాటక కేంద్రంగా ఖిల్లా అభివృద్ధి

**కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరుగులు,
ఖమ్మం గుమ్మం తుమ్మల.**





**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-**అభివృద్ధిలో ఖమ్మం జిల్లాను రాష్ట్రానికే తలమానికంగా నిలుపుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర టూరిజం శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన నేపథ్యంలో మంత్రి తుమ్మల పలు అభివృద్ధి పనులను చేపట్టేలా ప్రతిపాదనలు చేశారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం జిల్లా అభివృద్ధిని పరుగులు తీసేలా కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. ఖమ్మం నడిబొడ్డున ఉన్న ఖిల్లా 4 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉందన్నారు. 900 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ కోట పురాతన వైభవాన్ని సంతరించేలా కోట్లాది రూపాయల నిధులతో అన్ని హంగులతో పునర్నిర్మాణం చేపడతామన్నారు. ఎంతో చారిత్రకమైన కోటకు చాలా విశిష్టత ఉందన్నారు. గోడలను గ్రానైట్, సున్నపు గారెలతో నిర్మించారని చారిత్రక కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఖిల్లా సంపదను భావితరాలకు అందించేందుకు ప్రభుత్వం అభివృద్ధి చర్యలు చేపడుతుందన్నారు. ఖిల్లా వద్ద అభివృద్ధికి మంత్రి తుమ్మల ప్రతిపాదనలు ఇలా – ఖిల్లాను విద్యుత్ దీపాలంకరణతో సుందరీ కరణ,ఖిల్లా చరిత్ర, సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, కోట గోడలనిశు భ్రపరచిపునరుద్దరించుట,ఖిల్లాపైరోప్వేనిర్మాణంచేపట్టడం,ఖిల్లా పై వ్యూ పాయింట్ నిర్మాణం

## ప్రజావాణిలో ప్రజల విన్నపాలు

**అక్షర విజేత ఎర్రుపాలెం:**ఎర్రుపాలెం మండల కేంద్రంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంఆర్ఓ ఎంపీడీవో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజల నుంచి విన్నపాలను వినతులను సేకరించి వారి వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మార్వో మన్నే ఉషా శారద మాట్లాడుతూ మండల స్థాయి ప్రజలు తమ సమస్యలను మండలానికి వచ్చి వివిధ శాఖల వారికి సమస్యలతో కూడిన అర్జీలను ప్రజావాణిలో పెట్టుకున్నచో వాటికి తగిన పరిష్కారాలను వివిధ కీలక శాఖల అధికారులకు అప్పజెప్పి మీ సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఎంపీడీవో సురేందర్ మాట్లాడుతూ అన్ని శాఖల వారు అందుబాటులో ఉంటారు కనుక మీరందరూ సహకరించి మీ సమస్యలను సులువుగా పరిష్కరించుకోవచ్చు అని ఆయన మండల ప్రజానీకానికి విజ్ఞప్తిచేశారు.కార్యక్రమంలోఏవో విజయభాస్కర్ రెడ్డి,ఏఈ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.




## సిద్ధిపేట కాంగ్రెస్ కు కంచుకోట

**సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం.**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే పై చేయి ఉంటుంది.**

**బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్లో చేరుతున్న నాయకులు.**

**అధికారం కోల్పోయి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారు.**

**పదేళ్లు కెసిఆర్ కుటుంబం దోచుక తిన్నారు.**

**రైతుల రుణమాఫీ చారిత్రాత్మకం.**

**9 నెలల్లోనే అద్భుతమైన మార్పు జరిగింది.**

**కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

**అక్షర విజేత సిద్ధిపేట** సిద్ధిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట గా ఉండేదని ఆ పూర్వ వైభవాన్ని మళ్లీ తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి నాయకుడు మిద్దె రవి సీనియర్ మహిళ టిఆర్ఎస్ నాయకురాలు సంతోష తో పాటు అతని అనుచరులు హైదరాబాదులో సోమవారం కాంగ్రెస్ పార్టీలో మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు రైతులకు ఇస్తామన్న రుణమాఫీని అమలు చేసి చూపెట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కుతుందని అన్నారు. రైతుల రుణమాఫీ చారిత్రాత్మకమని దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసాన్ని సీఎం రేవంత్ రెడ్డి రైతుల కోసం చేసి చూపెట్టాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే ఎంతో అద్భుతం జరిగిందని అన్నారు. మరో పదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో లక్ష కూడా సరిగా రుణమాఫీ చేయలేదని అన్నారు. కెసిఆర్ కుటుంబం పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుక తిన్నదని ఆ పాపమే వల్లే అధికారం కోల్పోయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని ప్రజలు నమ్మి విశ్వసించి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం సీఎం రేవంత్ రెడ్డితో సాధ్యమవుతుందని ఆయన నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని వారి మాటలను నమ్మే



స్థితిలో కూడా ప్రజలు లేరని అన్నారు. రాబోయే స్థానిక పంచాయతీ ఎన్నికల్లో సిద్ధిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పై చేయి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి చంద్రం కౌన్సిలర్లు సాకీ ఆనంద్ బుచ్చిరెడ్డి రియాజ్ ఆలకుంట మహేందర్ పయ్యావుల సందీప్. మార్క సతీష్ గౌడ్ కలిముద్దీన్ రాషద్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అక్షర విజేత

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత నర్సంపేట/ నర్సంపేట నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు భానోత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షుల సమక్షంలో చంద్రయ్య పల్లి, దాసరిపల్లి, కమ్మ పెల్లి, మాదన్నపేట, బాంజీపేట, నాగుర్లపల్లి, ఇటుకల పెల్లి, ఆకుల తండా, రాజుపేట, ముత్తోజీపేట, మహేశ్వరం, గురిజాల, రాజుపేట, గుంటూరుపల్లి, చిన్న గురిజాల, లక్నపల్లి, ముత్యాలమ్మ తండా, రామవరం,ఏనుగుల్ తండ, ఇప్పల్ తండ, గ్రామాలలో 111 చెక్కులులబ్ధిదారులకు సుమారుగా మొత్తం డబ్బులు 2782500 రూపాయలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆదపడుచులు, తదితరులు పాల్గొన్నారు

# అంత్యక్రియలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

అక్షర విజేత,పెబ్బేరు:పెబ్బేరు మండల పరిధిలోని



కంచిరావుపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల గొల్ల బందలమ్మ అనారోగ్యంతో మరణించగా,ఇట్టి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా మానవతా దృక్పథం తో స్పందించి ఎమ్మెల్యే మృతురాలి కుటుంబానికి అయిదు వేల రూపాయల నగదును ఆర్థిక చేయూతగా గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్యాంసుందర్ గౌడ్ చేతుల మీదుగా మృతురాలి కుటుంబ సభ్యులకు ఇంటికి వెళ్లి అంద చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంధం రాముడు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంధం బాలచందర్, మంగలి భాస్కర్,ముష్టి వెంకటన్న ,యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్ ,వడ్డే బాలు, గంధం బాలు పాల్గొన్నారు.

# కే ఎల్ ఐ ఉపకాల్వ పనులు ప్రారంభం

## ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో పనులు ప్రారంభించిన డిసిసి ఉపాధ్యక్షులు,అధికారులు

అక్షరవిజేత,చారకొండ:జూపల్లి గ్రామ పంచాయతీ శివారు లో కే ఎల్ ఐ ఉప కాల్వ నిర్మాణ పనులను సోమవారం సంబంధిత అధికారులు,నాగర్ కర్నూల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వెంకటయ్య యాదవ్ గ్రామానికి చెందిన రైతులతో కలిసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకటయ్య యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి గ్రామ రైతుల తో కలిసి నిర్మాణ పనులు చేపట్టాలని కోరడంతో, ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారుల తో మాట్లాడి పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.అధికారులు పనులు చేపట్టడంతో గ్రామాల రైతులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అధికారులు, కాంట్రాక్టర్,రైతులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికులకు లాభాల వాటా సాధించిన ఘనత మహేంద్రదే

## శ్రామిక వర్గశ్రేయోరాజ్యం కోసం శ్రమించిన కార్మిక నేత కెఎల్ మహేంద్ర

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

## సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కెఎల్ మహేంద్ర 17వ వర్ధంతి



అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో: సింగరేణి కార్మికవర్గానికి లాభాలవాటా సాధించి పెట్టిన ఘనతే కెల్.మహేంద్రదేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవఅధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కెఎల్.మహేంద్ర 17వ వర్ధంతిని సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత మహేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడుతూ సింగరేణి సంస్థ నష్టాలకు సమ్మెలే కారణమంటూ అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోపణలపై కెల్ మహేంద్ర తీవ్రంగా స్పందించారన్నారు. ముఖ్యమంత్రి హామీని చట్టబద్ద హక్కుగా సాధించేందుకు మహేంద్ర కృషి చేశారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా కార్మికులు లాభాల వాటాను అనుభవిస్తుంటే ముఖ్యమంత్రులు లాభాల వాటా శాతాన్ని ప్రకటిస్తూ తామేదో కార్మికులకు మేలు చేస్తున్నామని ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమాన అవకాశాలతో బ్రతుకుసాగించే లోకాన్ని నిర్మించాలని మహేంద్ర కలలు కనేవారని ఆ లక్ష్యం ఇంకా నెరవేరలేదన్నారు. సింగరేణి యాజమాన్యంతో పాటు జాతీయంగా అంతర్జాతీయంగా యాజమాన్యాలతో జరిగిన చర్చల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించి కార్మిక వర్గానికి అనేక హక్కులు సాధించి పెట్టారని కొనియాడారు. శ్రామిక వర్గ శ్రేయస్సురాజ్యం కోసం తన జీవితకాలమంతా శ్రమించిన అంతర్జాతీయ శ్రామిక యోధుడు కెఎల్.మహేంద్ర లేనిలోటు కార్మిక వర్గానికి తీరనిదని ఆయన ఆశయాల సాధనకోసం కార్యకర్తలు పునరంకితం కావడం ద్వారానే ఆయన కోరుకున్న సమసమాజాన్ని స్థాపించగలమన్నారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబిర్ పాషా, యూనియన్ సలహాదారులు దమ్మాలపాటి శేషయ్య, యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, ఆర్గ నైజింగ్ కార్యదర్శి జి. వీరస్వామి, నగేష్, కె.రాములు, గట్టయ్య, మాతంగి లింగయ్య, అన్వ లక్ష్మినారాయణ, యూసుఫ్, జహీర్, నగేష్ పాల్గొన్నారు.

# ప్రజాసేవకు మారుపేరు వట్టికొండ సురేష్ బాబు

## సురేష్ బాబు నేటితరం న్యాయవాదులకు ఆదర్శం

## సంతాపసభలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో: కమ్యూనిస్టు భావాలను పుణికిపుచ్చుకున్న వట్టికొండ సురేష్ బాబు తన తుదిశ్వాస వరకు ప్రజా సేవకు అంకితమయ్యారని అయన ప్రజా సేవకు మారుపేరని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సీనియర్ న్యాయవాది పట్టణ ప్రముఖులు వట్టికొండ సురేష్ బాబు సంతాప సభ చుంచుపల్లి మండలంలోని కమ్మవారి సంత్రంలో సోమవారం జరిగింది. సంతాపసభలో కూనంనేని మాట్లాడుతూ న్యాయవాద వృత్తిని ఎంచుకొని అన్యాయానికి గురవుతున్న పేదలపక్షం వహించి వారికి న్యాయం జరిగేవరకు పోరాడారని అన్నారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొత్తగూడెం క్లబ్బు కార్యదర్శిగా కమ్మ సేవాసమితి అధ్యక్షులుగా విశేష సేవలు అందించారని నేటితరం న్యాయవాదులకు ఆదర్శమని అయన అడుగుజాడల్లో ప్రజా సేవకు అంకితం కావాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, రమేష్ బాబు, తుళ్లూరు బ్రహ్మయ్య, రామనాధం, కోనేరు పూర్ణ, బిక్కసాని నాగేశ్వర్ రావు, మాధవరావు, వర్ధన్ రావు, ప్రసాద్, శ్యామ్, కోటేశ్వర్ రావు, యూసుఫ్ పాల్గొన్నారు.




# అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న కమీషనర్ పై చర్యలు తీసుకోవాలి

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని జరుగుతున్న అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న మున్సిపల్ కమీషనర్ పై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలసి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న మున్సిపల్ కమీషనర్ పై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ తో కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణ నడి బొడ్డున బస్టాండ్ ఎదురుగా మధురబస్తీలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మిస్తున్న సెల్లార్ నిర్మాణం నిలుపుదల చేయాలని గత మూడు నెలలుగా ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన కమీషనర్ స్పందించడం లేదని మండిపడ్డారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ప్రభుత్వ కాలువను కబ్జా చేసి కాలువ దాటి బయటకు వచ్చి నిర్మాణం చేస్తున్నా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్న మున్సిపల్ కమీషనర్ పై జిల్లా కలెక్టర్ ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా కన్వీనర్ యెర్రంశెట్టి రాజేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, వినయ్ పాల్గొన్నారు.



# తల్లి సమాధికి నివాళులు అర్పించిన ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, కుటుంబ సభ్యులు

అక్షర విజేత, నారాయణఖేడ్:నారాయణఖేడ్ నియోజికవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ గారి వ్యవసాయ క్షేత్రంలో కి.షే చంద్రమ్మ శివరావు షేట్కార్ వర్ధంతి సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ఉమాదేవి దంపతులు, ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్ మాలదేవి దంపతులు,విజయ్ కుమార్ షేట్కార్,మాజీ జడ్పీటీసీ సంగీత జిత్తు షేట్కార్ దంపతులు, ప్రభావతి షేట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్,యువ నేత సాగర్ షేట్కార్ గారు కుటుంబ సభ్యులు సమాధికి పులు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

**బండి సంజయ్**

**అక్షర విజేత,కరీంనగర్:**స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలోని ప్రజలందరూ తమ ఇండ్లపై జాతీయ జెండాలను ఎగురవేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం రోజున కరీంనగర్లో తిరంగా జెండా ర్యాలీని ప్రారంభించి ఆయన మాట్లాడారు. జెండా పండుగ ప్రారంభమైంది. గత మూడు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం జెండా పండుగను ఘనంగా నిర్వహిస్తున్నాం. హర్ ఘర్ తిరంగా పేరుతో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీని తిరంగా యాత్రను నిర్వహిస్తాం. గత ఆగస్టు 15న సుమారు 23 కోట్ల మంది ప్రజలు తమ ఇళ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మళ్లీ ఈసారి కూడా అదే స్ఫూర్తిని కొనసాగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. అని బండి సంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, యువ మోర్చా, తదితరులు పాల్గొన్నారు.



# కరాటే కుంగ్ ఫు ఛాంపియన్స్ పెబ్బేరు సుమన్ అకాడమీ విద్యార్థులు

**గోల్డ్ మెడల్,సిల్వర్ మెడల్ కైవసం:మాస్టర్ శ్రీనివాసులు**

**అక్షర విజేత, పెబ్బేరు:**రెండవ నేషనల్ కరాటే కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం రోజు కల్వకుర్తి వేదికగా నిర్వహించారు.ఈ పోటీలలో పెబ్బేరు కు చెందిన సుమన్ కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొని పలు విభాగాల్లో గోల్డ్ మెడల్,సిల్వర్ మెడల్స్ సాధించారు.వీరిలో ఎల్లో బెల్ట్ కథస్ విభాగంలో గణేష్ గోల్డ్ మెడల్.వెపన్స్ విభాగంలో జోషిక,భవిత సిల్వర్ మెడల్.స్పారింగ్ విభాగంలో ధనుష్ మరియు బ్లాక్ బెల్ట్ స్పారింగ్ విభాగంలో తశ్విన్,భీష్మనాథ్,గోల్డ్ మెడల్.పవన్ కుమార్ సిల్వర్ మెడల్ సాధించారని,పోటీలో మెడల్స్ సాధించడం పట్ల పెబ్బేరు సుమన్ అకాడమీ మాస్టర్ శ్రీనివాసులు, అభినందిస్తూ సంతోష వ్యక్తం చేశారు. గెలుపొందిన విద్యార్థులకు సీనియర్ కరాటే మాస్టర్ మల్లికార్జున్ గౌడ్ మెడల్స్,సర్టిఫికెట్స్ అందజేసి అభినందనలు తెలియజేశారు.



# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినిలకు నూతన చట్టాల గురించి అవగాహన కార్యక్రమం

**చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు.**
**గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు.**
**నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది.**
**సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి.**

**అక్షర విజేత సిద్దిపేట**త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా సోమవారం రోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి. ఫైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మి అంజలి అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. మరియు తదితరులు పాల్గొన్నారు.



# బిసి సెల్ జిల్లా కార్యదర్శిగా చిక్కుడు అనిల్ కుమార్ నియామకం

**అక్షర విజేత సిద్దిపేట**సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా కార్యదర్శిగా చెర్ల అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చిక్కుడు అనిల్ కుమార్ ను నియామిస్తూ నియామక పత్రాన్ని బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు సూర్య వర్మ ,డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు .ఈ సందర్భంగా మీసం నాగరాజ్ యాదవ్ ,సూర్య వర్మ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త కు పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని ,పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త సైనికుని వలె పనిచేయాలన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లవలసిన బాధ్యత ప్రతి కార్యకర్త మీద ఉందన్నారు .నూతనంగా నియామకమైన అనిల్ కుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన జిల్లా అధ్యక్షులకు ,సహకరించిన మీసం నాగరాజ్ యాదవ్ కి ,మండల అధ్యక్షుడు మీసం మహేందర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు .ఈ కార్యక్రమంలో వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు సింగిరాల రాజు ,యూత్ కాంగ్రెస్ ఉడుత ప్రశాంత్ ,నాయకులూ రమేష్ వెంకటేశం ,తదితరులు పాల్గొన్నారు



# కొమరం భీం జిల్లాలో పలు పోలీస్ ఉన్నతాధికారులకు బదిలీలు.

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**–సోమవారం జిల్లా పోలీస్




కార్యాలయంలో జిల్లాలో బదిలీ అయినా పలు పోలీస్ ఉన్నతాధికారులు ఎస్పి డి.వి. శ్రీనివాసరావు ఐపిఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు నూతనంగా బాధ్యతలు చేపట్టిన పోలీస్ అధికారులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణతో బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేయాలని అదేవిధంగా కేసులను వీలైనంత తొందరగా పరిష్కరించి ఫిర్యాదుదారులకు పరిష్కారం వీలైనంత తొందరగా అందేలా చూడాలని తెలియజేశారు పలు పోలీస్ స్టేషన్లో చార్జ్ తీసుకున్న ఉన్నతాధికారుల యొక్క వివరాలు:

1. జైనూర్ సీఐ రమేష్
2. కౌటాల సిఐ రమేష్
3. చింతలమానపల్లి ఎస్సై- నరేష్
4. జైనూర్ ఎస్సై-సాగర్
5. సిర్పూర్ (యు) ఎస్సై-రామకృష్ణారావు
6. కాగజ్ నగర్ రూరల్ ఎస్సై-మహేందర్
7. వాంకిడి ఎస్ఐ ప్రశాంత్

పై పోలీసు అధికారుల లో కౌటాల సిఐ గా బాధ్యతలు స్వీకరించిన రమేష్ మరియు వాంకిడి ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ఎం ప్రశాంత్ మాత్రం వేరే జిల్లా నుంచి బదిలీపై కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు వచ్చారు మిగతా అధికారులందరూ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ లకు బదిలీ జరిగిందని ఎస్పీ తెలియజేశారు

# ఘనంగా శ్రీ నవదుర్గ సిల్క్స్ షోరూం ప్రారంభం

**ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి**

**అక్షర విజేత,ఎల్బీ. నగర్** సరూర్ నగర్ లోని కోదండరాం నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ నవదుర్గ సిల్క్స్ క్లాత్ షోరూం ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలుపుతూ నూతనంగా ఏర్పాటు చేసిన క్లాత్ షోరూం నెలకొల్పిన యువకులను అభినందించారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలకు ఎదిరి చూడకుండా స్వయం కృషి తో ఎదగాలని అన్నారు.పట్టు సారీస్, ఫ్యాన్సీ శారీస్,లెహంగాస్, రెడీమెడ్ పలు రకాల వెరైటీలు సరసమైన ధరలకే ఇక్కడ లభిస్తున్నాయని,అతి తక్కువ ధరలకే పలు రకాల దుస్తువులు మనకి అందజేస్తున్నారని తెలిపారు.మున్ముందు ఇంకా పై స్థాయి కి ఎదుగుతూ ప్రజలకి చేరువగా ఇలాంటి షోరూం లు ప్రారంభించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో దండెం రాజశేఖర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి రాములు మహేందర్ భార్గవ్,సాయి,ప్రవీణ్, చందు, మహేష్ తో పాటు నిర్వాహకులు నిమ్మల మధు,సాయి, గోపాల్ పాల్గొన్నారు.



అక్షర విజేత

## నవ లిమిటెడ్ సామాజిక సేవలు మరువలేనివి



**ఎస్.బి.ఐ, సిల్ బ్రాంచ్ మేనేజర్ ఎ.రవి ప్రసాద్**

**నవ మహిళా సాధికార కేంద్రంలో "అందం ఆరోగ్యం" పై శిక్షణ**

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**పాల్వంచ వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా నవ మహిళా సాధికార కేంద్రంలో "అందం ఆరోగ్యం" పై సోమవారంశిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో సింగపూర్ ఇంటర్నేషనల్ బ్యూటిషియన్ ట్రైనర్ స్వప్న పాల్గొని సౌత్ ఇండియన్ బ్రైడల్ మేకప్ ఆధునిక హెయిర్ స్టైల్ ఆధునిక హెయిర్ కట్ మోటివేషనల్ తరగతుల అంశాలు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు యోగ్యత పత్రాల బహుకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్.బి.ఐ, సిల్ బ్రాంచ్ మేనేజర్ ఎ.రవి ప్రసాద్ మాట్లాడుతూ నవ లిమిటెడ్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనిల్, భానుప్రకాష్,దీప్తి, అనుష, ఆదిత్య, శ్రీనివాస్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష,

**17 మందికి 19.000 వేల రూపాయలు జరిమానా**

**అక్షర విజేత సిద్దిపేట**సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 17, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం రోజు సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 17 మందికి ? 19,000/-వేల రూపాయల జరిమాన విధించారు. మరియు ఇద్దరు వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బిఎస్పీ అనిత

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం లో శ్రీనివాస్ మహరాజ్, ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీ బీఎంసీ మహిళా అధ్యక్షురాలు అనిత కి కేఎల్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో దేపా భాస్కర్ రెడ్డి,పుట్టగాళ్ల జగన్,అనిత తదితరులు పాల్గొన్నారు జై కాంగ్రెస్ జై కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



# సెల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడిన సి. ఈ. ఐ .ఆర్ పోర్టల్ నందు నమోదు చేయండి.

**సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**ఫోన్ రికవరీలో జిల్లా పోలీసుల పనితీరును**

**అభినందించిన జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎంతో ఇష్టంగా డబ్బులు వ్యచ్చించి కొన్న విలువైన మొబైల్ ఫోన్ల దొంగతనాల వలన విసిగివపోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రజానికానికి విముక్తి కల్పించడానికై తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ గత సంవత్సరం ఏప్రిల్ నెలలో అందుబాటులోకి తీసుకువచ్చిన సి. ఈ .ఐ .ఆర్ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుంది అన్నారు. గత 15 రోజులలో మిస్ అయిన మొబైల్ ఫోన్లలో 30 మొబైల్ ఫోన్ లను ట్రేస్ చేయడం జరిగిందని ఇది జిల్లా పోలీసుల పనితీరుకు మంచి నిదర్శనం అని ఎస్పీ తెలియజేశారు ఫోన్ రికవరీలో భారత దేశంలో తెలంగాణ రాష్ట్రం రెండవ స్థానంలో ఉందని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అసిఫాబాద్ జిల్లా కూడా మంచి పనితీరు కనబరిస్తుందని జిల్లా పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే నందు బ్లాక్ చేసి సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా



తీసుకోవాలన్నారు సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి మోసపోతున్నారు అన్నారు ఎవరైన దొంగిలించబడిన ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు పోయి అనవసర లింకు లను ఓపెన్ చేయకూడదని, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని సూచించారు సైబర్ నేరాలకు గురైనట్లైతే వెంటనే 1930 కు కాల్ చేసి గాని సైబర్ క్రైమ్ నందు గాని ఫిర్యాదు చేయాలని సూచించారు ఇట్టి నేరం జరిగిన వెంటనే ఫిర్యాదు చేసినట్లయితే నష్టపోయిన సొమ్మును తిరిగి రికవరీ చేసే అవకాశం ఉంటుందని మరియు పోలీస్ స్టేషన్లో నేరానికి సంబంధించిన అన్ని ఆధారాలను సమర్పించాలని తెలియజేశారు

# గ్రామ కార్యదర్శులకు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వార్నింగ్

**నిద్రలేచింది మొదలు... పనిలో నిమగ్నమవ్వాలి**

**- ఏ గ్రామ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలి**

**వ్యవసాయశాఖ ఏఈవోలకూ ఇదే వర్తిస్తుంది**

**- ఖచ్చితంగా వారి పరిధిలోని క్లస్టర్లోనే ఉండి పనిచేయాలి**

**- వచ్చే సోమవారం నాటికి ఇది అమలుకావాలి**

**- గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరి**

**- వారి పనితీరును ఎప్పటికప్పుడు రిపోర్టు చేయాలి**

**అక్షర విజేత నేలకొండపల్లి** నిద్రలేచింది మొదలు... పనిలో నిమ్నగమవ్వాలి.. ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండి పనిచేయాలి... అప్పుడే గ్రామంలో నెలకొన్న సమస్యలు... స్థానిక స్థితిగతులపై పట్టుకలిగి ఉంటారు... పాలేరు నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న పలు పంచాయతీ కార్యదర్శులపై ఫిర్యాదుల అందాయి... మొదటి తప్పుగా మందలించి వదిలేయడం జరుగుతుంది. ఇదే పునరావృతం అయితే ఊరుకునేది లేదు... వారికి ట్రాన్స్ ఫర్ అనేది ఉండదు... శాఖాపరమైన చర్యలకు పూనుకోవాల్సి ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గ్రామ కార్యదర్శులను హెచ్చరించారు. అలాగే వ్యవసాయ శాఖ ఏఈవోలు కూడా వారు పనిచేసే క్లస్టర్ పరిధిలోనే నివాసం ఉండాలని సూచించారు. ఓ గ్రామంలో నివాసం ఉంటూ మరో గ్రామంలో లేదా వేరే మండలం నుంచి ఇంకో మండలంలోని ఏదైనా గ్రామంలో పనిచేసే వారు తక్షణమే వారు పనిచేసే గ్రామాలకు నివాసం వెళ్లాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా ఇది అమలు కావాలని డీపీవోకు సూచించారు. ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఖరీఫ్ పంటల సాగు, పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నియోజకవర్గంలోని మేజర్ గ్రామ పంచాయతీలకు చెందిన కార్యదర్శుల నుంచి ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశ అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రతి గ్రామ పంచాయతీల్లో డైనమిక్ గా పనిచేసే కార్యదర్శులను నియమించాలన్నారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా లాంటి మేజర్ గ్రామ పంచాయతీల్లో అవసరాన్ని బట్టి మరో పంచాయతీ కార్యదర్శిని కూడా నియమించాలని సూచించారు. రాబోవు ఏడాదిలోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని... అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు. పలువురు సిబ్బంది కాసులకు కక్కుర్తి పడి పాఠశాలలకు 200మీటర్ల లోపు కూడా మద్యం దుకాణాలకు అనుమతి ఇచ్చారని వాటి వివరాలను సేకరించి వారిపై చర్యలకు ఉపక్రమించాలని సంబంధిత అధికారులను
ఆదేశించారు.



- ప్రజలను వేధిస్తే.... టార్గెట్ చేస్తా...

ఎవరి పని వారు చేసుకుంటూ పోతే ఎవరిని మందలించనని... కానీ ఏదైనా పనికోసం ప్రజలు ఆయా గ్రామల్లో పనిచేస్తున్న ప్రభుత్వ సిబ్బంది దగ్గరికి వచ్చినప్పుడు వారికి ఆ పనిచేయకుండా వారి దగ్గర ఏదైనా ఆశించి ఇబ్బందులకు గురిచేసినట్లు తన దృష్టికి వస్తే ఆ సిబ్బందిని కానీ ఆ అధికారిని కానీ ఖచ్చితంగా టార్గెట్ చేస్తానని హెచ్చరించారు. ఆయా గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్ కు అర్హులైన వారిని గుర్తించాలని, అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని.... పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆ అనర్హుడిని ఉదాహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు. కావున వాటి మీద దృష్టి సారించాలని కార్యదర్శులకు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అంగన్ వాడీలు, ఆశావర్కర్లను సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలోనూ తన సొంత ఖర్చుతో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని త్వరలోనే అవి పూర్తవుతాయని తెలిపారు. వ్యవసాయశాఖ సిబ్బందితో మాట్లాడుతూ.... రైతు రుణమాఫీ ఎంతమందికి అందింది... ఇంకెంతమందికి అందాలనే జాబితాను రూపొందించాలన్నారు. అందనివారికి ఏ రిమార్క్ కింద అందలేదో అనేది కూడా చెప్పాలన్నారు. పామాయిల్ సాగు, ఖరీఫ్ పంటలపై దృష్టిసారించాలని సూచించారు. రైతు వేదికల వద్ద రైతు సోదరులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, జెడ్పీ సీఈవో, డీపీవో, డీఎల్ పీవో, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, ఇతర శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# భారత్ మాల కాంట్రాక్టర్లు బింగి దొడ్డి చెరువు నుండి అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణాను ఆపాలి.



అక్షర విజేత గద్వాల్ టౌన్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఐజ మత్స్యకార సంఘం.ఐజ మండలం బింగు దొడ్డి చెరువు నుండి సిక్స్ లైన్ కాంట్రాక్టర్లు అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణాను ఆపాలని ఐజ మండల కేంద్రానికి చెందిన మత్స్యకార సంఘం నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలాచారి ఆర్ డి ఎస్ మాజీ నీటి సంఘం అధ్యక్షులు తానగల సీతారామ రెడ్డి ఐజ పట్టణ అధ్యక్షులు అడ్వకేట్ మధు కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాస్టర్ షేక్షావలి ఆచారి మరియు మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు దరిశెల్లి మాట్లాడుతూ..గత రెండు సంవత్సరాలుగా భారత్ మాల సిక్స్ లైన్ కాంట్రాక్టర్లు ఇలాంటి అనుమతులు పొందకుండా బింగి దొడ్డి చెరువు నుండి పై ఒండ్రు మట్టిని తొలగించి 50 అడుగుల లోతుల్లో మొరము త్రవ్వి సిక్స్ లైన్ కు తరలిస్తున్నారు. ఇట్టి విషయంపై సంబంధిత ఇరిగేషన్, మైనింగ్ అధికారులను సంప్రదిస్తే ఎలాంటి అనుమతులు మా నుండి పొందలేదని అధికారులు చెప్పారన్నారు.1984 నుండి ఈ చెరువులో ఐజ పట్టణానికి చెందిన మత్స్యకారులు చేప పిల్లలను వదిలి వాటిని పెంచి చిరు వ్యాపారంతో కుటుంబాలను నడుపుకునేవారు.ఇవాళ సిక్స్ లైన్ కాంట్రాక్టర్లు 50 అడుగుల లోతు మట్టిని తీయడంతో చేపలను వదిలే అవకాశం లేక దాదాపు 500 కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మిషన్ కాకతీయ చట్టం కింద మూడు అడుగుల లోతు కంటే ఎక్కువ తీయకూడని అవకాశం ఉంటది కానీ దాదాపు 50 అడుగుల లోతుల్లో మట్టిని తీసి అక్రమ చర్యలకు పాల్పన్నారని భారత్ మాల కాంట్రాక్టర్లపై విరుచుకుపడ్డారు.వీళ్ళ లక్షల మెట్రిక్ టన్నుల మట్టిని అక్రమంగా తరలించరని అదేవిధంగా వడ్డేపల్లి మండలం తనగల గట్టు విషయంలోనూ తక్కువ పరిమిషన్ తీసుకొని వేల టన్నుల మెట్రిక్ టన్నుల మట్టిని తరలించి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్లపై అధికారులు చర్యలు చేపట్టి రోడ్డున పడ్డ 500 మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారామరెడ్డి ,ఐజ పట్టణ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ మత్స్యకార సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం 26,000 ఇవ్వాలి సిఐటియు డిమాండ్

అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట గ్రామపంచాయతీ కార్మికులును పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు సమస్యల పరిష్కరించాలని ఒక రోజు సమ్మెలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఒక్క సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ మండల నాయకులు వెంకటప్పయ్య అధ్యక్షతన జరిగిన సభలో అర్జున్ మాట్లాడుతూ అర్హులైన వారిని కార్యదర్శులుగా నియమించాలని జీవో 51ని సవరించాలని విధి నిర్వహణలో చనిపోయిన కార్మికులకు 10 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అందరికీ పిఎఫ్ ఈఎస్ ఐ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెన్ఫిట్స్ ఇవ్వాలని ధహన సంస్కారాలకు 30000 రూపాయలు ఇవ్వాలని వయసు మీరిందనే పేరుతో ఉద్యోగాలను తొలగించవద్దని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల ను అనేక భ్రమలు పెట్టిందని ఆనాడు సమ్మె చేస్తున్నప్పుడు ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు టెంట్ దగ్గరకు వచ్చి అనేక హామీలు ఇచ్చారని కానీ ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతున్న ఇంతవరకు వారి డిమాండ్లను నెరవేర్చలేదని పెండింగ్ వేతనాలు ఇవ్వలేదని కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్ లను నెరవేర్చాలని లేనియెడల భవిష్యత్తులో నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించినారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నరసింహారావు యూనియన్ నాయకులు ముత్తారావు,బుజ్జమ్మ, మహేష్, మల్లయ్య, భూషణం, రామారావు తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పకడ్బందీగా ఏర్పాట్లు

అక్షర విజేత సిద్దిపేటసోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్ మరియు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణపై జిల్లా అధికారులతో చర్చించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ, మండల కార్యాలయాల్లో ఉదయం 8 గంటలకు, ఐడిఓసి మరియు జిల్లా అధికారుల కార్యాలయాలలో ఉదయం 8:30 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించాలని అన్నారు. ఉదయం 9:30 గంటలకు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ముఖ్య అతిథిచే జాతియ జెండా ఆవిష్కరణ మరియు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని ఈ వేడుకలకు అన్ని శాఖల జిల్లా అధికారులు సిబ్బందితో సహా హాజరుకావాలని అన్నారు. ఈ వేడుకలకు వచ్చే వీఐపీలకు, స్వాతంత్ర సమరయోధులకు, అధికారులకు, జిల్లా ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకల నిర్వహణలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, త్రాగునీరు, మెడికల్ స్టాల్ అందుబాటులో ఉంచాలని అలాగే పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. డిగ్రీ కళాశాల గ్రౌండ్లో స్టేజ్ ఏర్పాటు, బ్యారికేడింగ్, డయాస్ డెకరేషన్, మైక్ సెట్, పోలీస్ పెరేడ్ ఏర్పాట్లు, ప్రజా పాలనకు సంబంధించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి, గృహజ్యోతి, మహిళా శక్తి, రైతు రుణమాఫీ, స్వచ్ఛధనం పచ్చదనం, వనమహోత్సవం, అమ్మ ఆదర్శ పాఠశాలలు తదితర పథకాలపై శకటాలను ప్రదర్శించాలని, ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేయాలని, పాఠశాల విద్యార్థులచే స్వాతంత్ర దినోత్సవానికి సంబంధించిన అంశాలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, స్వాతంత్ర సమరయోధులను సన్మానించేందుకు ఏర్పాట్లు చేయాలని, ఉత్తమ ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలతో సన్మానించేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డిఓ సదానందం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, సిద్దిపేట అర్బన్ తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు తహశీల్దారు కు వినతిపత్రం అందజేత

మోఖా చూపించండి



అక్షర విజేత గజ్వేల్:భూపట్టాలు ఉన్నప్పటికీ మోఖా లేకపోవడం వల్ల కొంతమంది భూమిని కబ్జా చేస్తున్నారని పలుగుగడ్డ, మందాపూర్ గ్రామ రైతులు అన్నారు. సోమవారం జగదేవపూర్ తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు కృష్ణమోహన్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలో సర్వే నంబర్ 445 లో గత కొన్నేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం రైతులకు భూ పట్టాలు అందించారని వివరించారు. సర్వే ప్రకారం 412 ఎకరాలు ఉండగా ప్రస్తుతం కొంతమంది రియల్టర్లు భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. పట్టాలు అందించి మోఖా చూపెట్టకపోవడం వల్ల రైతులం ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టప్రకారం కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కలెక్టర్ దృష్టికి రెండు గ్రామాల భూ సమస్యలను తీసుకెళ్లి న్యాయం చేసేలా కృషి చేయాలని తహశీల్దారును కోరారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి అధ్యక్షుడుగా నడికుడ శివ నియామకం

నియామక పత్రాన్ని అందజేసిన కేఎల్ఆర్



అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నడికుడ శివ మహేశ్వరం మండలం ఐఎన్టియుసి అధ్యక్షులుగా నియమించారు. మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నా వంతు కృషి నిరంతరం చేస్తానని శివ అన్నారు. అధ్యక్షుడిగా నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామ భాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఇబ్రాయిల్ మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్, సేవ్య నాయక్. కార్తీక్, రోహిత్, గణేష్, శశికాంత్ నాయక్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఒ సి అందించిన ఎమ్మెల్యే విజయుడు

అక్షర విజేత వడ్డేపల్లి జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం పరిధిలోని కొంకల గ్రామానికి చెందిన చాకలి సవారి గారి ఆపరేషన్ కొరకు ? 5,00,000/- లక్షలు రూపాయలు ఎల్ఓసి కాపిని ఎమ్మెల్యే విజయుడు అందజేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి,పుల్లూరు రఘురెడ్డి,అనిల్,తదితరులు ఉన్నారు.



అక్షర విజేత

## మధుసూదన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే విజయుడు



అక్షర విజేత వడ్డేపల్లి జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల పరిధిలోని పైపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి అనారోగ్యం కారణంగా కర్నూల్ విజయ్ దుర్గా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఎమ్మెల్యే విజయుడు వెళ్లి పరామర్శించారు. మెరుగైన చికిత్స అందజేయాలని డాక్టర్లకు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట పుల్లూరు నాగేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, ఉన్నారు.

## ఎస్పీకి సమస్యలు విన్నవించిన బాధితులు

అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:బాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సంబంధిత




అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అడిగి తెలుసుకున్నారు. అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మొత్తం 07 గురు భాదితులు ఎస్పీని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుపుకున్నారు. ఇందులో నలుగురు భాధితులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో తమ ఫిర్యాదుల మేరకు నమోదైన కేసులలో జాప్యం జరగకుండా విచారణ జరిపించి తమకు న్యాయం చేకూర్చాలని కోరుతూ కేసుల వివరాలను ఎస్పీకి తెలిపారు. ఒక భాధితురాలు తనను తన పిల్లలను గత మూడు సంవత్సరాలుగా తన భర్త పట్టించుకోవడం లేదని తమకు న్యాయం చేయాలని కోరారు. మరో ఇద్దరు భాధితులు ఇటీవల తమ ఇండ్లలో జరిగిన దొంగతనం కేసుల విషయమై దొంగలను పట్టుకుని పోగొట్టుకున్న తమ సొత్తును తమకు అందేవిధంగా చేసి తమకు న్యాయం చేకూర్చాలని కోరారు. ఈ ఏడుగురు బాధితులు విషయంలో వెంటనే విచారణ చేపట్టి భాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

## గ్రామ దేవతల పండుగ సంబరాల్లో కె.ఎల్.ఆర్



అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం నియోజకవర్గం కోళ్లపడకల్, పోరండ్ల గ్రామాల్లో జరిగిన పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... అమ్మవారి దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎలాంటి అంటు వ్యాధులు గ్రామాల్లో ప్రబలకుండా గ్రామదేవత కాపాడుతుందని.. బోనాల ఉత్సవాల్లో అందుకే అమ్మవారికి మొక్కులు చెల్లిస్తామని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం, కందుకూరు మండల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణ కార్పేరేషనుకి వేయి కోట్లు కేటాయించాలి

**అత్వరలో జరగబోయే తెలంగాణ కేబినెట్ నిర్ణయంలో నాయిబ్రాహ్మణ కార్పేరేషన్ తీర్మానాన్ని తక్షణమే చేర్చాలి.**

**నాయిబ్రాహ్మణ సేవాసంఘం సిద్దిపేటజిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్.**

అక్షర విజేత సిద్దిపేట పదాహారు బీసీ , ఎస్సీ , ఎస్టీ కార్పొరేషన్ల ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాయిబ్రాహ్మణులను విస్మరించటం దురదృష్టకరమని ఆ సంఘం సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పదేళ్ల పాలనలో నాయి బ్రాహ్మణ సంక్షేమ నిధి 250 కోట్లు చొప్పున రెండు దశల్లో ప్రకటించి దశల వారిగా ఫెడరేష్ను సొసైటీల ద్వార కొందరికి, వ్యక్తిగతంగా యాభైవేల చొప్పున కొందరికి ఇచ్చారని, వందల మంది గ్రామీణ క్షౌరవృత్తి వారికి వృత్తి నైపుణ్య శిక్షణ ఇపించ్చారని తర్వాత ప్రవేశపెట్టిన బిసి బందు పథకంలో బాగంగ కూడా కొద్దిమందికి ఇచ్చారని అయితే ఇప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే కోవలో నాయిబ్రాహ్మణులకు పలు సంక్షేమ ఫలాలను అందించాలని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఫెడరేషనును కార్పోరేషనుగా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాట విస్మరిస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని యాదనరేందర్ హెచ్చరించారు. ఇప్పటికే గత ఎనిమిది నెలల నుండి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో అనేకమంది శాసనసభ్యులు నాయిబ్రాహ్మణుల సంక్షేమం కోసం ఆలోచన చేయాలని ప్రభుత్వానికి సూచనలిస్తున్న క్యాబినెట్ మంత్రివర్గ సభ్యులకు చీమకుట్టినట్టుగా లేదని తక్షణమే నాయిబ్రాహ్మణ




కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి నాయిబ్రాహ్మణుడినే కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని అలాగే ముప్పైమూడు జిల్లాల నుండి నాయిబ్రాహ్మణులను డైరెక్టర్లు గా నియమించి నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి వేయి కోట్లు కేటాయించి కార్పొరేషనును సజావుగా సాగేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలకులకు ఉన్నదని సిద్ధిపేట జిల్లా నాయిబ్రాహ్మణ సేవాసంఘం జిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్ డిమాండ్ చేశారు. తెలంగాణ మంత్రివర్గం ప్రకటించిన ఫెడరేషన్ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం లో నాయిబ్రాహ్మణులను విస్మరించిందని ఇప్పటికైన త్వరలో జరగబోయే తెలంగాణ కేబినెట్ సమావేశ నిర్ణయంలో నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని చేర్చి తక్షణమే ఏర్పాటు చేయాలని దానికి పాలక వర్గంని నియమించాలని యాదనరేందర్ అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అక్షర విజేత గజ్వేల్ :పాఠశాలను వీడిన నాటి నుండి నేటి వరకు వివిధ రంగాల్లో స్థిరపడిన విషయాలను నెమరేసుకున్న పూర్వ విద్యార్థులు. కుకునూరు పల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-2010 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కుకునూరు పల్లి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ఒకరినొకరు అలై బలై చేసుకుంటూ ఆప్యాయంగా పలక రించు కుంటూ విద్యార్థులు కలుసుకున్నారు. 14ఏళ్ల తర్వాత అప్పుడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు వారి వద్ద విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో ఒక చోట కలుసుకుని కష్టసుఖాలు పంచుకున్నమని స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ స్నేహితుల%శీ% పూర్వ విద్యార్థుల సమ్మేళనం ద్వారా కలుసుకున్నమని అన్నారు. ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి తీపి గుర్తులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి ఫోటోలు దిగారు. ఆట పాటలతో ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో అప్పటి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, రవి కిరణ్,జనార్ధన్ చారీ,సత్యనారాయణ రెడ్డి, కుకునూరు పల్లి మాజీ సర్పంచ్ నరేందర్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఏకాగ్రత ఉంటేనే విద్యలో రాణిస్తారు

**గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ స్వాతి**

అక్షర విజేత,చొప్పదండి: విద్యార్థులకు ఏకాగ్రత ఉంటేనే విద్యారంగంలో రాణించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలను తీసుకువస్తారని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ స్వాతి అన్నారు ఈ మేరకు గురుకుల కళాశాలలో నిర్వహించిన స్వాగతోత్సవ వేడుకలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళికను రూపొందించుకొని ఇప్పటినుండే ఏకాగ్రతతో విద్యను అభ్యసిస్తే అనుకున్న ఆశయాలను సాధిస్తారని అన్నారు ప్రతి విద్యార్థి నేటి నవీన నాగరికతకు సాంకేతిక పరిజ్ఞానానికి అనుకూలంగా తమ పరిజ్ఞానాన్ని పెంపు చేసుకోవాలని సూచించారు విద్యార్థులు ఇతర విద్యార్థులతో స్నేహంగా ఉంటే ఇతర అంశాలపై సముచిత ఆలోచనలు కలుగుతాయని అన్నారు విద్యా సంవత్సరం ఆరంభం నుండే 10 పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులు ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా చదవాలని సూచించారు ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి ఆటపాటలతో విద్యార్థులు కేరింతలు కొడుతూ ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకోగా వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో గురుకుల వైస్ ప్రిన్సిపల్ అలివేలు. దీప్తి బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు




## చనిపోయిన బైక్ మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

అక్షర విజేత అయిజ చిన్న తాండ్రపాడ్ గ్రామానికి చెందిన ప్రబు బైక్ మెకానిక్ చనిపోవడం తో వారి కుటుంబం విషాదం నెలకొందిచేతికి వచ్చిన కొడుకు మంచి వర్క్ నేర్పించాలనే ఉద్దేశంతో బైక్ మెకానిక్ పనికి వదలగా మొదట అయిజ లో పని చేసి తర్వాత అతని కుటుంబం హైదరాబాద్ కు వలసపోతే అక్కడే మెకానిక్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు అయితే నిన్న అనగా ఆదివారం అక్కడే చనిపోవడం జరిగింది. చనిపోయిన విషయం తెలుసుకోనీ అంత్యక్రియలకు అయిజ మండలం టూ విల్లర్స్



మెకానిక్ యూనియన్ లీడర్ సత్యం తరుపున చందాలతో 20.000రూఆర్తిక సహాయం వారి తల్లికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అయిజ మండల మెకానిక్ యూనియన్ సబ్యులు పాల్గొనడం జరిగింది.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# పోడు సాగుదారులందరికీ వెంటనే పట్టాలు ఇవ్వాలి

## సిపిఐ ఎంఎల్ ప్రజాపందా

అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని పోడు సాగుదారులకు పట్టా హక్కులు కల్పించాలని. సిపిఐ ఎంఎల్ ప్రజాపందా ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి. అనంతరం ఏవో కి వినతి పత్రం అందించారుఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్- మాస్ లైన్ (ప్రజా పంథా) పాల్వంచ డివిజన్ కార్యదర్శి: గోకినపల్లి ప్రభాకర్. మాట్లాడుతూ. గత 30 సంవత్సరాల కాలం నుండి పోడు సాగు చేసుకుంటున్న గిరిజన ,గిరిజనేతర పేదలకు పట్టా హక్కులు కల్పించకుండా, కొందరికి మాత్రమే ఇచ్చి మిగతా వారిని ఇబ్బంది పెడుతున్నారని. పోడు సాగుదారులకు హక్కులు లేవనే నేపంతో ఫారెస్ట్, పోలీస్ అధికారులు దాడులు చేస్తూ, పంటలను ధ్వంసం చేస్తూ, అక్రమ కేసులు బనాయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని.కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన, గిరిజనేతర పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూములన్నింటికీ పట్టా హక్కులు కల్పించాలని. అక్రమ కేసులు ఎత్తివేయాలని. ఫారెస్ట్, పోలీస్ అధికారుల దాడులు ఆపాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు:నిమ్మల రాంబాబు,
అశ్వరావుపేట మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, ప్రగతిశీల మహిళా సంఘం పాల్వంచ డివిజన్ నాయకురాలు. వగ్గేల పద్మ,కే.శ్రీను, ఎట్టి శ్రీను ,యం రామకృష్ణ పసుపులేటి సుబ్బలక్ష్మి,యస్కే జరీనా, తాటి లలిత, మల్లమ్మ, యస్ పద్మ తదితరులు పాల్గొన్నారు.




# దేశంలోని ప్రముఖ ఐఐఐటీల్లో సీట్లు సాధించిన మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థులు

## విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ ధనంజయ్

అక్షర విజేత మహేశ్వరంతెలంగాణ మోడల్ స్కూల్ మహేశ్వరంలో 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న ఎంపీసీ విద్యార్థులు "మునావత్ సిద్దు" మరియు "కాట్రావత్ శివ" అనే ఇద్దరు విద్యార్థులు ఐఐటి జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి దేశంలోనే అత్యున్నతమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యూనివర్సిటీలలో సీట్లు సాధించారు.మునావత్ సిద్దు" అనే విద్యార్థి 'త్రిపుర' రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీ 'అగర్తల' యందు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు సాధించాడు.కాట్రావత్ శివ" అనే విద్యార్థి 'మణిపూర్' రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీ 'ఇంపాల్' నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు సాధించాడు. కళాశాల ప్రిన్సిపాల్ బి.ధనుంజయ్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ మహేశ్వరం విద్యార్థులు ప్రముఖ యూనివర్సిటీలలో సీట్లు సాధించి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు.విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో చదువుకుంటూ భవిష్యత్తులో వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలను చేరుకోవాలని తెలిపారు.విద్యార్థులకు క్రమం తప్పకుండా సబ్జెక్టుల్లో శిక్షణిస్తూ,విలువైన సూచనలు ఇస్తూ మరియు సందేహాలను నివృత్తి చేస్తూ విద్యార్థుల విజయంలో కీలక పాత్ర పోషించిన పాఠశాల ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ ధనుంజయ్ అభినందించారు.

# సీఎంఆర్ఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలో మంజూరైన సీఎంఆర్ఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,మీర్ పేట్ జిల్లెలగూడ మ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కందుకూరు మండలం పరిధిలో మంజూరైన 66 సీఎంఆర్ఫ్ చెక్కులు సుమారు రూ. 17,50,000/-ఈరోజు లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపిన సబితా ఇంద్రారెడ్డి,గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ ప్రభుత్వంలో నిరుపేదలకు తగినంత సహాయం అందడం లేదు అని అన్నారు.నిరుపేదలు మాత్రమే వినియోగించుకునే సీఎంఆర్ఫ్ లాంటి పథకాన్ని చిన్నచూపు చూడకుండా ఇంకా ఎక్కువ నిధులు కేటాయించి పేదలకు న్యాయం చెయ్యాలని సబితా ఇంద్రారెడ్డి, అన్నారు,కార్యక్రమంలోమండల్ పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్,వైస్ చైర్మన్ విజయేందర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సురసని సురేందర్ రెడ్డి ,గంగాపురం లక్ష్మీనరసింహ రెడ్డి ,ఎంపీటీసీల ఫోరమ్ మాజీ అధ్యక్షులు సురసని రాజశేఖర్ రెడ్డి ,మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెగనాథ్ రెడ్డి,మాజీ సర్పంచులు రామకృష్ణరెడ్డి ,గోవర్ధన్ గర్,కాకి దశరథ ,జ్యోతిచంద్రశేఖర్ ,నందీశ్వర్ గారు ,మాజీ ఎంపీటీసీలు ఇందిరదేవేందర్ ,మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్ ,బొక్క దీక్షిత్ రెడ్డి ,ఎస్సి సెల్ అధ్యక్షుడు సామయ్య , డైరెక్టర్లు శేఖర్ రెడ్డి ,పొట్టి ఆనంద్ ,ప్రకాష్ రెడ్డి,పిట్టల పాండు ,దేవిలాల్ నాయక్ ,దర్శన్ రెడ్డి ,కృష్ణారెడ్డి ,కొండల్ రెడ్డి ,లక్ష్మణ్ చారి,రమేష్ ,తేజ నాయక్ ,వెంకటేష్ ,మనోహర్, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.



# అక్షర విజేత కథనానికి స్పందన

## సొంత ఖర్చుతో బోరింగ్ రిపేరు మరమ్మతులు

## బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ముంత మల్లయ్య యాదవ్

అక్షర విజేత వీపనగండ్ల:వీపనగండ్ల మండల కేంద్రంలోని అమ్మాయిపల్లి వెళ్లే రోడ్డు సమీపంలో ఉన్నటువంటి రంగారెడ్డి మైసమ్మ వద్ద బోరింగ్ పనిచేయక మైసమ్మ కాడికి వచ్చినటువంటి భక్తులు నీళ్ల కోసం బావుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని "అక్షర విజేత" దినపత్రికలో ప్రచురియం చేయడం జరిగింది. వెంటనే గ్రామ పెద్దలు మండల బిఆర్ఎస్ పార్టీ నేత మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు ముంత మల్లయ్య యాదవ్ స్పందించి పనిచేయని బోరింగ్ ను రిపేరు చేపట్టి భక్తులకు నీళ్లు అందే విధంగా పనులు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా రంగారెడ్డి మైసమ్మ వద్ద బోరింగ్ పనిచేయక భక్తులు త్రాగునీటి కోసం బావుల చుట్టూ తిరిగే పరిస్థితి నెలకొన్నది. కాబట్టి భక్తులు ఇబ్బందులు ఎదుర్కోవద్దని సొంత ఖర్చుతో బోరింగ్ రిపేర్ మరమ్మతులను చేపట్టడం జరిగిందని వారు అన్నారు. మైసమ్మ వద్దకు వచ్చే భక్తులకే కాక పంట పొలాలకు వెళ్లే రైతులకు,రైతు కూలీలకు,అమ్మాయిపల్లి రోడ్డు వెంట వెళ్లే ప్రయాణికులకు,మూగ జీవులకు తాగునీటికి ఇబ్బందులు తొలగించాలనే ఉద్దేశంతో బోరింగ్ రిపేరు మరమ్మతులను చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. రంగారెడ్డి మైసమ్మ కాడికి వెళ్లేటువంటి భక్తులకు సహకరించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# నిషేధిత గంజాయి పట్టివేత

అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:కొత్తగూడెం వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శేషగిరినగర్ వద్ద ద్విచక్ర




వాహనంపై నిషేధిత గంజాయిని తరలిస్తున్న మోహనకృష్ణ అనే వ్యక్తిని సోమవారం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలను కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ వివరించారు. చింతూరు నుండి దిగుమతి చేసుకుని కొత్తగూడెంలోని నిర్మానుష్య ప్రాంతాల్లో యువతకు గంజాయి అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించడం జరిగిందని తెలిపారు. గంజాయి సేవించే వారిపైనా కేసులు నమోదు చేసిట్లు పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా గంజాయి అమ్మిన సేవించిన సరఫరా చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువకులు చెడు మార్గాల వైపు వెళ్లకుండా చదువుపై దృష్టి సారించి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ కరుణాకర్ తో పాటు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నియమించాలి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు




అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఆటో కార్మికులందరూ కలిసి సూరం గుట్ట ఆటో డ్రైవర్స్ యూనియన్ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తుక్కుగూడ ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డులో ఏఐటియుసి యూనియన్ జెండా ఆవిష్కరణ చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులుగా బి సురేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు హాజరై మాట్లాడుతూ కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆటో కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం 1988లో రోడ్డు రవాణా చట్టం తీసుకురావడం జరిగింది అప్పుడున్నటువంటి ప్రభుత్వం ట్రాన్స్ పోర్ట్ మరియు ఆటో డ్రైవర్లకు వెసులుబాటుగా ఉండే విధంగా చలాన్లు తక్కువలో ఉండేది బిజెపి లోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం 2019 నూతన రోడ్ రవాణా చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ యొక్క చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తే ఏ ఒక్క డ్రైవర్ కూడా రోడ్డు మీద నడిపే పరిస్థితి ఉండదన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశయి

అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
రాష్ట,జిల్లాకాంగ్రెస్,నాయకులకు,అనుబంధసంఘాలఅధ్యక్షులకు,కార్పొరేటర్లకు,డీవిజన్అధ్యక్షులకు,కార్యవర్గ సభ్యులకు, ప్రస్తుత/మాజి ప్రజా ప్రతినిధులకు,గ్రామశాఖఅధ్యక్షులు,కార్యకర్తలకు,అభిమానులకు 13-08-2024 న ఉదయం 11.00 గంటలకు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గం స్థాయి జనరల్ బాడీ సమావేశం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు క్యాంపు కార్యాలయం నందుకలదు. ు-కావున అందరు సకాలంలో విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలరని తుమ్మల క్యాంపు కార్యాలయం ఇన్చార్జి మనవి చేస్తున్నారు

అక్షర విజేత

# పోలీసుల ఔదార్యానికి హాట్సాఫ్ చెప్పిన స్థానికులు

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-కొమురం భీం రెబ్బెన మండల పోలీస్ స్టేషన్లో మహిళా బాధితురాలు ఆరోగ్యపరమైన సమస్యతో పోలీస్ స్టేషన్ లోపలనే



అపస్మార్క స్థితిలో పడిపోవడంతో అక్కడే ఉన్న మహిళా పోలీస్ సిబ్బంది వెంటనే గమనించి బాధితురాలు ఫిట్స్ కారణంగా కింద పడిపోవటం పడిపోవడంతో తలకు గాయం తలగడంతో రక్తస్రావం జరిగింది దీని గమనించిన ఎస్సై చంద్రశేఖర్ మహిళ పోలీస్ సిబ్బంది హుటాహుటిన తమ స్వాహస్తా లోకి తీసుకొని పరుగు పరుగున స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చేరవేశారు దీంతో బాధితురాలికి ప్రధమ చికిత్స అందించారు దీంతో రెబ్బెన పోలీస్ అధికారితో పాటు సిబ్బందికి స్థానిక ప్రజలు అభినందించారు

# సెప్టెంబర్ 9వ తేదీన జాతీయ అదాలత్



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-కొమురం భీం జిల్లా సెప్టెంబర్ 9వ తేదీన జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని జిల్లా జడ్జి ఎం.వి.రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో ఉన్న బ్యాంకింగ్, ఫ్రీ లిటిగేషన్ సివిల్ క్రిమినల్ ఎలక్ట్రిసిటీ భూవివాదాలు వివాహ కేసులు వాహనాల కేసులు చిట్ ఫండ్స్ కేసులు పరిష్కారం కోసం లోక్ అదాలత్ వినియోగించుకోవాలని దీనికోసం ఈనెల 24వ తేదీన పోలీసు ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు

# పుట్టినరోజు సందర్భంగా మధ్యాహ్న భోజనంలో సహకారం



అక్షర విజేత,చొప్పదండి: తెలంగాణ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం లో అనుసంధానం చేసిన అతిథి భోజనం లో భాగంగా, చొప్పదండి పట్టణానికి చెందిన పొన్నాల అంజయ్య శ్రీరామ్ వెల్డింగ్ షాప్ తన పుట్టినరోజు సందర్భం గా జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్కాపూర జూలపల్లి పాఠశాల విద్యార్థులకు సోమవారం రోజున మధ్యాహ్న భోజనంలోకి ఆలుగడ్డ కర్రి, టొమాటో పప్పుకు కావలసిన సామగ్రి5కేజీ ఆలగడ్డలు, 3కేజీ పెసరపప్పు, 2కేజీ టొమాటోలు, 1కేజీ నూనె అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూస రమేష్ ,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పుట్టినరోజు జరుపుకుంటున్న పొన్నాల అంజయ్య కు శుభాకాంక్షలు మరియు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.

# డౌన్ డౌన్ కెసిఆర్

## భూస్థాపితం చేయాలి టిఆర్ఎస్ బి ఆర్ ఎస్ పార్టీని.

అక్షర విజేత గద్వాల్ టౌన్ బి జి ఆర్ ఎల్కూర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు నాలుగు కోట్ల ప్రజానీకం తెలంగాణ రాష్ట్రము ఏర్పడితే మన కొలువులు మన నీళ్లు నిధులు నియామకాలు మన పాలన మన రాజ్యాధికారం అన్నీ మనమే అంటూ కలలు కంటూ వాటి కోసం ఎన్నో ఉద్యమాలు ధర్నాలు బందులు రాస్తారోకాలు కోట్ల పిడికిళ్ళు పిడికిలెత్తి నినాదాలు చేస్తూ 1300 మంది పైగా ప్రాణాలు బలిదానం చేసుకుంటూ అందులో ముఖ్యంగా శ్రీకాంతాచారి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలే అర్పించాడు. అగ్గిపుల్ల లేకున్నా హరీష్ రావు పెట్రోల్ డబ్బా పట్టుకొని నాటకమాడి.రోజు జ్యూసులు తాగుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నేను కూడు నీళ్లు లేకుండా నిరసన చేస్తున్న అంటూ కెసిఆర్ ఆడిన దొంగ డ్రామాలలో వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల ప్రజల కలలో పోరాటంలో నేను బి జి ఆర్ %ఎవశ్రీనబతీ% ఒకడిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయి అంటూ అందులో ఒక చిన్న కల నాది చాలామంది ఒకప్పుడు ఏలుకూరు గ్రామంలో కావచ్చు జోగులాంబ గద్వాల నియోజకవర్గంలో కావచ్చు తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద కావచ్చు కంప్యూటర్లు పెన్నులు పేపర్లు లేని కాలంలో నోటి మాటలకు కొన్ని ఆస్తులు కొన్నారు ఎద్దుల కల్లాలు ఎద్దుల దొడ్లు ఇలాంటివన్నీ పరిష్కారం అవుతాయి అనుకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ని ముఖ్యమంత్రి చేసిన తర్వాత మళ్లీ కొత్తగా 2018-19 సంవత్సరం వరకు అన్ని భూములు ఆర్ ఓ ఆర్ చూపిస్తూ అన్ని భూములు ఆన్లైన్లో ఉన్నాయి ఈయన తెచ్చిన షరతుల వల్ల ఇనాం భూములంటూ నేటికీ చాలామంది రైతుల భూములు ఆన్లైన్లో కనబడక లోన్లు తీసుకోవడానికి అవకాశం లేక రైతుబంధు పడక చాలామంది రైతులు ఇప్పటికీ నేటికీ మనోవేదనకు గురవుతూ ఆ సమస్యలు పరిష్కారం కాక సతమతమవుతున్నారు. అందులో నా సమస్య ఏల్కూరు గ్రామం మల్దకల్ మండలం సర్వేనెంబర్ 462/ఘ గుంటన్న రంగన్న ఖాతా నంబర్ 369. నా పేరు మీద పహానిలో మాత్రం పేరు చూపిస్తుంది ఆన్లైన్లో డి ఎస్ పెండింగ్లో లో ఉంది కారణం ఈ భూమి ఖిద్మత్ ఇనామి అని... కిద్మతి ఇనామ్ అయితే ఆ సర్వే నంబరు మొత్తం అలాగే పెండింగ్ ఉండాలి కదా కొంతమందివి ఆన్లైన్లో చూపించడం ఎందుకు కొంతమందికి రైతుబంధు డబ్బులు పడడం ఎందుకు కొంతమందికి పడకపోవడం ఎందుకు? చూశారా ఎన్ని లోతుపాతులు ఉన్నాయో మీకు అనుమానం ఉంటే ఆన్లైన్లో చెక్ చేయండి ఎవరైనా సరే టిఆర్ఎస్ పార్టీ లీడర్లు కావచ్చు టిఆర్ఎస్ పార్టీ అధినేతలు కావచ్చు.... ఎంత ఘోరమంటే తలుచుకుంటే కళ్ళల్లో కన్నీళ్లే వస్తాయి దాని పరిష్కారం చేసుకోవడానికి పోతే మండలంలో కాసర పహానీలు లంచాలు, ఆర్ డి ఓ కార్యాలయంలో కాసర పహాని ఇచ్చి లంచాలు ఇవ్వాలి ఆర్డిఓ ఆఫీస్ లో ఓ ఆర్ సి ఇస్తే ఆ లెటర్ తెచ్చి మండలంలో ఆర్ ఐ కి ఇస్తే పంచనామా చేయడానికి లంచాలు ఇవ్వాలి. అయినా గాని భూములు పరిష్కారం కావడం లేదు కాబట్టి మనము ముఖ్యమంత్రులను మంత్రులను ఎమ్మెల్యేలను ఎన్నుకునేది మన సమస్యలను పరిష్కరించడానికి అంతేగాని మనకు సమస్యలు తెచ్చి పెట్టడానికి కాదు కదా అందుకే అందుకే టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చెయ్యాలని నా బలమైన కోరిక ఇలాంటి వాళ్లను మళ్లీ మళ్లీ గెలిపిస్తే ఎన్ని సమస్యలు ఇలాంటి వాళ్ళని చూసి ఇతర ప్రభుత్వ వాళ్లు కూడా ప్రజలను ఇబ్బంది పెట్టే షరతులు చట్టాలు తెస్తారు కాబట్టి వీళ్లకు టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెబితే టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తే నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా వాటిని పరిష్కారం చేస్తుందని నా చిన్ని ఆలోచన కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ ఆలోచించి టిఆర్ఎస్ పార్టీకి రేపు వచ్చే స్థానిక ఎన్నికలలో ఎవరు కూడా ఓటు వేయకుండా ఇతర పార్టీలకు మీకు నచ్చిన పార్టీకి ఓటేసుకుంటారో లేదంటే పార్టీలను చూడకుండా మంచి మనసులను చూసి ఓటు వేసి గెలిపిస్తే బాగుంటుంది నాకు తెలిసి ఏది ఏమైనా టిఆర్ఎస్ పార్టీకి మాత్రం ఓటు వేయవద్దు భూస్థాపితం చేయాలి చేద్దాం ఇట్లు ఖిద్మతి ఇనం భూమి బాధితుడు ఎలుకూరు రంగన్న..

అన్నం పెట్టిన వాడికి మనం సున్నం పెడితేఎలా ఉంటుందో. తెలంగాణ రాష్ట్రం కోసం మనం ఎన్నో కష్టాలు పడి కొత్త రాష్ట్రం కొత్త పాలన అంటూ టిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెస్తే చివరికి ఒరిగింది ఏమి లేదు ఉన్నోడు ఉన్నట్టుగానే బాగుపడ్డారు లేనోడు లేనట్టుగానే అయిపోయాడు కేసీఆర్ కుటుంబం బాగుపడింది. పదవులు పొందిన వాళ్లు పథకాల పొందిన వాళ్లు వందల ఎకరా భూములకు రైతుబంధు డబ్బులు తిన్నాడు బాగుపడ్డారు తప్ప లేనోడు పేదోడు బడుగు బలహీనుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఎవరు ఏబాగుపడలేదు విద్యా ఉపాధి వైద్యం ఎక్కడా మెరుగుపడలేదు కనుమరుగు అయిపోతుంది తప్ప కాబట్టి టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేద్దాం

# సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలి

అక్షర విజేత గజ్వేల్:దామరకుంట, గ్రామాన్ని సబ్ ఇన్స్పెక్టర్ ఓ. దామోదర్ సందర్శించిప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి .గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు అని సబ్ ఇన్స్పెక్టర్ ఓ. దామోదర్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని ఈకేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్‌లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.




# బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా నీలారపు నరేందర్ యాదవ్

అక్షర విజేత నర్సంపేటబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన నీలారపు నరేందర్ యాదవ్ ను వరంగల్ జిల్లా కార్యదర్శి గా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నీలారపు



నరేందర్ యాదవ్ మాట్లాడుతూ ఈ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులందరికినా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అదే విధంగా జిల్లాలో బీసీ లను బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, చెన్నూరి రవి, నర్సంపేట పట్టణ నాయకులు కుమార్ పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# అబద్ధాలు.. అంకెల గారడీలు

అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో బీజేపీ జిల్లా కార్యాలయంలో ఎం పి అరుణమ్మ మీడియా సమావేశంరాష్ట్ర బడ్జెట్ పై ఎం పి అరుణమ్మ ఘాటు వ్యాఖ్యలు అంకెల గారడి, అబద్ధపు హామీలలో నెంబర్ -1 కాంగ్రెస్రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఎం పి డి కె అరుణమ్మ హాట్ కామెంట్స్ వీళ్ళకు చేతకాదు.. మేము చేస్తామంటే చేయనివ్వరు గతంలో కె సి ఆర్ అనుసరించిన బాటలోనే రేవంత్ నడుస్తున్నాడు కేంద్రం రాష్ట్రానికి డబ్బులు ఇవ్వడం లేదన్నది పచ్చి అబద్ధం కేంద్ర బడ్జెట్ తో అన్ని వర్గాలు, రంగాల అభివృద్ధి సాధ్యంసి ఎం విదేశీపర్యటనపై ఎం పి డీకే. అరుణమ్మ సెటైర్లు అబద్ధపు హామీలు, అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు మహబూబ్ నగర్ ఎంపీ డీకె అరుణమ్మ. సోమవారం మహబూబ్ నగర్ లో మీడియాతో మాట్లాడిన అరుణమ్మ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. ఇచ్చిన ప్రతి హామీలో కోత పెడుతున్న కాంగ్రెస్ కు చిత్త శుద్ధి ఉంటే.. కేటాయింపులతో సరిపెట్టకుండా పూర్తిస్థాయిలో రుణమాఫీ, రైతు బంధుతోపాటు ఇతర హామీలు అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతోనే రాష్ట్రంలో ప్రతి అభివృద్ధి పని జరుగుతోందన్నారు. రాష్ట్ర బడ్జెట్ పై.రాష్ట్ర బడ్జెట్ రాష్ట్ర బడ్జెట్ లో అంకెల గారండి తప్ప చేసింది ఏమి లేదు గతంలో లో %ఎతీం% ప్రభుత్వం కేటాయింపులు, ఖర్చులపై క్యాగ్ రిపోర్ట్ ఏం చెప్పిందో ఈ మధ్యే చూసాము ఇప్పుడు వీళ్ళు కేటాయింపులతో జబ్బలు చర్చుకుంటున్నారు.. కానీ ఖర్చుపెట్టినప్పుడు చూద్దాం

ఎన్నికలలో ముందు ఇచ్చిన ప్రతి హామీకి కోతలు పెడుతున్నారు

2 లక్షల రుణమాఫీ పై.అంతా చేసాం ఇంత చేసాం కాదు ఎంత మందికి ఎన్ని లక్షలు ఖర్చు చేసారో లెక్కలు విడుదల చేయాలి రైతు భరోసా ఇప్పటి వరకు ఇవ్వలేదు రైతు కూలీలకు భృతి ఇవ్వడం లేద మహిళలకు 2500 ఇవ్వడం లేదు

-ఇక అధికారం లోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారుఇటీవల విడుదల చేసిన జాబ్ కాలెండర్ లో జాబ్స్ ఎన్నిస్తారో చెప్పలేదు కేంద్రంపై విమర్శలా మాట్లాడితే కేంద్రం ఏమిస్తలేదు ఏమిస్తలేదు అంటున్నారు గతంలో కె సి ఆర్ మాదిరిగానే రేవంత్ రెడ్డి కేంద్రం పై ఆరోపణలు చేసి ఎక్కడికెళ్లారో చూసాము.. వీళ్ళు కూడా అంతే...అన్ని వర్గాలకు, అన్ని రంగాల అభివృద్ధికి దోహదపడే బడ్జెట్ కేంద్రం బడ్జెట్ పేద మధ్య తరగతి మహిళలు, రైతులు, యువతకు ప్రాధాన్యం ఇచ్చాము రాబోయే



అయిదేళ్లలో 4కోట్ల ఇల్లు నిర్మాణం చేపట్టబోతున్నాం హైదరాబాద్ - బెంగళూరు గ్రీన్ ఫిల్డ్ జాతీయ రహదారి 6 లేన్లతో కట్టబోతున్నాం నారాయణపేట, గద్వాల మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇచ్చాము.జాతీయ రహదారుల నిర్మాణంతో పాటు, అమృత్ స్కీం కింద మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు గ్రామపంచాయతీలకు కేంద్రం నిధులు ఇస్తుంటే.. రాష్ట్ర ప్రభుత్వం వాటిని తమ ఖాతాలో వేసుకుంటోంది కేంద్రం నుంచి వచ్చిన నిధులను పెండింగ్ బిల్లు చెల్లించాలని డిమాండ్ రాష్ట్ర అవసరతాను మ్యాచింగ్ గ్రాంట్స్ కింద ప్రతిపాదనలు పంపాలి వచ్చిన నిధులు సద్వినియోగం చేసుకోకుండా బట్టకాల్చి మీద వేస్తామంటే ఊరుకోను

చిత్తచుద్ధి ఉంటే.ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఎక్కకాలం లి 2 లక్షల రుణఫీ చేయాలి రైతు భరోసా అమలు చేయాలి ఇచ్చిన హామీలను యాజిటిజ్ గా అమలు చేయాలి మీరు చేయరు మమ్మల్మి చేయనివ్వరురాష్ట్రంలో ఏ పథకం అమలుకు ఎంత ఖర్చు అవుతుందో కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలి కేంద్రం విడుదల చేసిన నిధులను గ్రామపంచాయతీల్లో బకాయిలు చెల్లించాలి ఏ రాష్ట్రానికి ఎంత కావాలో మేము ఆలోచించి నిధులు కేటాయించి నిధుల కేటాయింపులుసి ఎం యూఎస్ టూర్ పై సెటైర్లులి

సి ఎం విదేశీ పర్యటనపై ఎం పి అరుణమ్మ సెటైర్లుఇదంతా ఉట్టిదో.. గట్టిదో చూద్దాం

ఎప్పుడు కనిపించే టోల్లే అయన వెంట ఉన్నారు ఎన్ని కోట్ల పెట్టుబడులోస్తాయో..? ఎన్ని కంపెనీలు వస్తాయో చూస్తాం కదా గతంలో కె టి ఆర్ కూడా ఇలానే విదేశీ పర్యటనలు చేసి అన్ని తెస్తున్నాం అన్నారు.. మరి విళ్లేం చేస్తారో చూద్దాం

## బీసీ పవర్ వరంగల్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులుగా కొమ్ము శ్రీకాంత్, రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు

అక్షర విజేత నర్సంపేటభారత చైతన్య యువజన పూలే వారసుల రాజ్యం ( బీసీ పవర్ ) వరంగల్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులుగా నర్సంపేట పట్టణానికి చెందిన కొమ్మ శ్రీకాంత్ ను నియమించిన బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులుఆబోతు రాజు యాదవ్ఈ సందర్భంగా రాజు యాదవ్ నర్సంపేట పట్టణంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూబీసీ విద్యార్థుల సమస్యల పైన, బీసీలకు రావాల్సిన హక్కుల సాధనలో అందరినీ భాగస్వామ్యం చేస్తూబీసీ రాజ్యాధికార దిశలో అడుగులు వేయాలని లక్ష్యంతోపనిచేస్తున్నది బీసీ పవర్ అని అన్నారు. ఈ మధ్యకాలంలో జరుగుతున్న బీసీల ప్రధాన డిమాండ్ ప్రధాన పోరాటంలో కొమ్మ శ్రీకాంత్ పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాడని అందుకు గుర్తించిబీసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా శ్రీకాంత్



మాట్లాడుతూనా నియమకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్ ,జిల్లా మహిళా అధ్యక్షురాలు వరంగంటి కవిత డివిజన్ మహిళా అధ్యక్షురాలు గాదం స్వప్న యాదవ్, డివిజన్ నాయకులు బాల్నె సుభాష్ గ పట్టణ అధ్యక్షులు సనత్ కృతజ్ఞతలు తెలిపారు,

## మాజీ సర్పంచ్ తో పాటు పలువురిని పరామర్శించిన..... టిడిపి పాలిటి బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు.

అక్షర విజేత కోటనందూరు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి అధికార పక్ష నేత యనమల రామకృష్ణుడు కోటనందూరు మండలంలో పలువురిని పరామర్శించారు.

బిల్లనందూరు గ్రామ మాజీ సర్పంచ్ మాతిరెడ్డి నూకరాజు అనారోగ్యంతో బాధపడుతుండగా ఈరోజు(సోమవారం) యనమల రామకృష్ణుడు వారిని పరామర్శించారు. ఎస్ఆర్ పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సింగంపల్లి అచ్చియ్యనాయుడు అనారోగ్యంతో ఇటీవల మరణించిగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. జగన్నాధపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుడివాడ నాగరాజు



అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇదే గ్రామానికి చెందిన 10వ వార్డు మెంబర్ మారుతిరెడ్డి మహాలక్ష్మి అనారోగ్యంతో మరణించిచగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సుర్ల లోవరాజు, మోట్కూరు వెంకటేష్, కోటనందూరు టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ గాడి రాజబాబు, మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు, ప్రముఖ వ్యాపారవేత్త వెలగా వెంకటకృష్ణారావు, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోడపాటి సత్యనారాయణ, కాకరాపల్లి సర్పంచ్ బంటుపల్లి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ వాసం నాగేశ్వరరావు, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ నవాబ్ జాని, సీనియర్ నాయకులు అంకంరెడ్డి రమేష్, గొర్లి అచ్చియ్య నాయుడు, పోతల సూరిబాబు ఎర్ర చిన్న సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీనీ జయప్రదం చేయండి

ఎమ్మార్పీఎస్ షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు పెంటనోళ్ల రవికుమార్ మాదిగ

నేడు మందకృష్ణ మాదిగ హైదరాబాదుకు రాక.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు అభిమానులు భారీగా తరలిరండి రవికుమార్,

అక్షర విజేత మహేశ్వరంఎస్సీ వర్గీకరణ విజయం తర్వాత



ఆగస్టు 13వ తేదీ మందకృష్ణ మాదిగ హైదరాబాదుకు వస్తున్న సందర్భంగా నిర్వహించే ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని ప్రజలు ప్రజాసామిక వాదులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఎమ్మార్పీఎస్ షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు పెంటనోళ్ల రవికుమార్ మాదిగ పిలుపునిచ్చారు. మేధావులు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ కు అండగా నిలబడ్డ ప్రజాసామిక ఈ విజయోత్సరాలలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు పెంటనోళ్ల రవికుమార్ మాట్లాడుతూ..30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి విజయం సాధించిన మందకృష్ణ మాదిగ మాదిగకి పెద్ద ఎత్తున మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులు స్వాగతం పలకాలని అన్నారు.

## బైరాగిగూడలో అందుగుల పోచమ్మకు నివాళి



అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బైరాగిగూడ గ్రామానికి చెందిన అందుగుల సత్యనారాయణ మాతృమూర్తి పోచమ్మ పరమపదించారు. కాంగ్రెస్ పార్టీకి కోసం అహర్నిశలు కష్టపడే సత్యనారాయణ తల్లి చనిపోవడం బాధాకరమన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. బైరాగిగూడలో పోచమ్మ పార్థివదేహానికి నివాళి అర్పించిన్న కిచ్చనగర్ లక్ష్మారెడ్డి .అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి మనోధైర్యం ఇవ్వాలని.. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

## ఉపాధ్యాయులకు పదోన్నతులు:-

అక్షర విజేత /బుట్టాయిగూడెం:బుట్టాయిగూడెం మండలం పురం ఐటిడిఏ వద్ద ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం జరిగింది. ఐ టి డి ఏ పరిధిలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు అప్ గ్రేడ్ అయిన తెలుగు-3, హిందీ-4, వ్యాయామ ఉపాధ్యాయులు-3 పోస్టులకు నేడు పదోన్నతి కౌన్సెలింగ్ ను ఉప సంచాలకుల వారి సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పి వీ ఎస్ నాయుడు, డివైఈవో నీలయ్య, ఏ ఎం ఓ శిరమయ్య, సూపరిండెంట్ సృజన మరియు ఏ టి ఏ, యుటిఎఫ్, ఏపీటీఎఫ్ ఏపీ టీ డబ్ల్యూ టి నాయకులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# పర్యాటక రంగాల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**రాష్ట్ర మంత్రులతోకలిసి కిన్నెరసాని ప్రాజెక్టు, బడ్జెట్ హెూటల్ సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని**



**అక్షర విజేత భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**భద్రాచలం పుణ్యక్షేత్రం కిన్నెరసాని పర్యాటక కేంద్రాన్ని సందర్శించేందుకు రాష్ట్ర నలుమూలలనుంచి వచ్చే వారికి జిల్లా ప్రజలకు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో ఇల్లందు క్రాస్ రోడ్డులో బడ్జెట్ హెూటల్ సిద్ధమవుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామసాయం రఘురాం రెడ్డితో కలిసి సోమవారం పాల్వంచ కిన్నెరసాని పర్యాటక కేంద్రాన్ని, ఇల్లందు క్రాస్ రోడ్డులోని బడ్జెట్ హెూటల్ సోమావారం అయన సందర్శించారు. ఎమ్మెల్యేగా అప్పటి పర్యాటకశాఖామంత్రితో సంప్రదింపులు జరిపిన ప్రతిపాదించిన ఫలితంగా గత యుపిఎ ప్రభుత్వ బడ్జెట్ హెూటల్ మంజూరు చేసిందని మంజూరైన బడ్జెట్ హెూటల్ తాజా మాజీ పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు అందుబాటులోకి రాలేదని, కోట్లాది రూపాయలు వెచ్చించిన నిర్మాణాన్ని గాలికి వదిలేశారని ఆరోపించారు. తాను మంజూరు చేయించిన హెూటలును అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో ప్రభుత్వంపై వత్తిడి చేసిన ఫలితంగా ఇటీవల మంజూరైన రూ. 5 కోట్లతో పనులు జరుగుతున్నాయని, పనుల పరిపూర్తికి మరిన్ని నిధులు కేటాయించాలని రాష్ట్ర పర్యాటక మంత్రిని కోరినట్లు తెలిపారు. అదేవిదంగా కిన్నెరసాని అద్దాల మేడవరకు అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ప్రాజెక్టుకు రిటైనింగ్ వాల్, 500 ఎకరాల్లో జూలాజికల్ పార్కు, నదిపై సస్పెన్షన్ వంతెన, ఐలాండును ఆహ్లాదంగా కేంద్రంగా తీర్చిదిద్దాలని, సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేయాలనీ, కిన్నెరసాని నుంచి మణుగూరు వరకు టైగర్ రెస్క్యూ కారిడార్ ఏర్పాటు చేయాలని తదితర ప్రతిపాదనలను పర్యాటక శాఖా మంత్రి జూపెల్లి కృష్ణారావుతోపాటు ఇతర మంత్రుల ముందు ఉంచినట్లు తెలిపారు. తన ప్రతిపాదలపై సానుకూల స్పందన లభించినట్లు తెలిపారు. కిన్నెరసాని ప్రాజెక్టులు జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేవరకు, అదేవిధంగా హరిత హెూటల్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేవరకు విశ్రమించబోనని రాష్ట్ర పెద్దలను నిద్రపోనివ్వాలని స్పష్టం చేశారు. వీరి వెంట జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, పాల్వంచ మండల, పట్టణ కార్యదర్శులు వి పూర్ణచందర్ రావు, ఏ సాయిబాబు తదితరులు వున్నారు.

# చిన్న పత్రికలకు అక్రిడేషన్ల విషయంలో హైకోర్టు తీసుకున్న నిర్ణయం హర్షనీయం: గడ్డం అంజి

**అక్షరవిజేత కోదాడ.** కోదాడ పట్టణంలోని మీడియా మిత్రుల సమావేశంలో గడ్డం అంజి మాట్లాడుతూ పెద్ద పత్రికలు పెద్ద మీడియాతో పాటు చిన్న పత్రికలను గుర్తించకుండా 2016 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం జీవో 239 ప్రకారంగా ఏబిసిడి వర్గీకరణ ప్రకారంగా కొనసాగించడం అనేది సరైన విధానం కాదని హైకోర్టు ఇచ్చిన అన్ని పత్రికలను సమానంగా గుర్తించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుకు గడ్డం అంజి వ్యక్తం చేశారు. అసలే జర్నలిస్టులు ఎలాంటి వేతనాలు రాబడి లేకుండా ప్రజలకు ప్రభుత్వాలకు ఉచిత సేవ చేస్తున్న నేపథ్యాన్ని యాదగిరి గుర్తు చేశారు. చిన్న మీడియా పెద్ద మీడియా అని తేడా లేకుండా అన్ని పత్రికల ద్వారా సేవలు పొందుతున్న ప్రభుత్వాలు కొంతమందికి మాత్రమే కొమ్ము కాయడం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా ప్రభుత్వాలకు చెంపపెట్టు లాంటి నిర్ణయం తీసుకున్న హైకోర్టు నిర్ణయాన్ని గౌరవించి అన్ని పత్రికలకు అన్ని మీడియాలకు సమాన విలువలను ఇచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మనస్సాక్షి శ్రీనివాస్... ఆర్టిఐ నిఘ పేపర్ నెమ్మది వెంకటేశ్వర్లు... మీడియా టుడే పేపర్ వీరబాబు... సూర్య ఛానల్ శ్రీనివాస్... తెలంగాణ టైమ్స్ శ్రీకాంత్. పవన్ కుమార్. పయనించే సూర్యుడు దినపత్రిక. 999, రిపోర్టర్ యాదవుల సైదులు, జనం న్యూస్ రిపోర్టర్ కందిబండ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న ఆలయంలో తలనీలాల టెండర్ ను ఆన్లైన్లో నిర్వహించాలి

**టెండర్ గోల్ మాల్ లో కాంగ్రెస్ నేత హస్తం**

**ఆలయ ఈవో పారదర్శకంగా వ్యవహరించాలి**

**సీపీఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి**

**అక్షర విజేత, కొమురవెల్లి:** కొమురవెల్లి మల్లన్న ఆలయంలో తలనీలాల టెండర్ ను ఆన్లైన్లో నిర్వహించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ. ఆలయంలో తలనీలాలకు గత సంవత్సరం 86 లక్షలకు టెండర్ అయిందని ఈసారి తక్కువ ధరకు దక్కించుకోవడానికి ఓ కాంగ్రెస్ నాయకుడు ఆలయ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ బయట వ్యక్తులు టెండర్ లో పాల్గొనకుండా చేస్తున్నాడని ఆరోపించారు. ఆలయ ఆదాయానికి గండి కొట్టే ప్రయత్నం జరుగుతుందని తలనీలాల టెండర్ ప్రక్రియలో ఆలయ ఈవో బాలాజీ పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ టెండర్ ప్రక్రియ ఆన్లైన్లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ అవకతవకలపై దేవాదాయ రాష్ట్ర కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. గత సంవత్సరం కంటే భక్తులు వేల సంఖ్య లో వస్తున్నారని అన్ని టెండర్లు హెచ్చు పాటలు పాడి తగ్గించుకుంటున్నారని, తలనీలాల టెండర్ ప్రక్రియలో గోల్మాల్ జరుగుతుందని తెలిపారు. వెంటనే ఆన్లైన్ లో టెండర్ నిర్వహించాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన లేవనెత్తుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, మండల నాయకులు తేలు ఇస్తారీ, తాడూరి మల్లేశం, చి%శీ%తల శ్రీనివాస్, నీల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ నాయకుల మద్దతు

**కాగజ్ నగర్**కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపల్ కార్యలయంలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మీకులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంనాటికి 19 వ రోజకు చేరుకుంది. సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కార్మీకులకు మద్దతు తెలుపుతూ సమ్మెలో పాల్గొని మాట్లాడారు. చాలీ చాలని వేతనాలకు పని చేసిన కార్మీకులకు రావలసిన 3 నెలల వేతనాలు, ఐదు సంవత్సరాల పీఎఫ్ ను వెంటనే చెల్లించాలనికార్మీకులు డిమాండ్ చేసారు.



## నూతన బదిలీపై వెళ్తున్న ఎస్సైలకు సన్మానం



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**–కొమరం భీం వాంకిడి మండలనికి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంత్ ను మరియు బదిలీపై వెళ్తున్న డి సాగర్ ను రాష్ట్ర మాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించాలని కోరారు. వాంకిడి మండలానికి ఈ గత ఎస్సై సాగర్ ఎనలేని సేవలు అందించారు

## నల్లబండగూడెంలో ఫీవర్ సర్వే



**అక్షరవిజేత కోదాడ**అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని స్థానిక కోదాడ మండలంనల్ల బండ గూడెం గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది గృహ సందర్శనలు చేసి గడపగడపకు సందర్శించి జ్వరాలతో ఉన్న రోగులను గుర్తించి రక్త నమూనాలను సేకరించి చికిత్స అందించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యతను తెలియజేస్తూ దోమలు పుట్టకుండా ,దోమలు కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆరోగ్య విద్యను అందించారు కార్యక్రమంలో హెచ్ ఈ వో ఉపేందర్, పీహెచ్ఎన్ అనంత లక్ష్మి, సూపర్వైజర్ ఉమామహేశ్వరి, యాతాకుల మధుబాబు, నరసింహ, పరమేశ్వరి,గోపమ్మ ,గ్రామ కార్యదర్శి మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## కోళ్ల పడకల గ్రామంలో బోనాల ఉత్సవాలు

**ముఖ్యఅతిథిగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం మండలం కోళ్లపడకల్, పోరండ్ల గ్రామాల్లో జరిగిన పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... అమ్మవారి దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఎలాంటి అంటు వ్యాధులు గ్రామాల్లో ప్రబలకుండా గ్రామదేవత కాపాడుతుందని.. బోనాల ఉత్సవాల్లో అందుకే అమ్మవారికి మొక్కులు చెల్లిస్తామని గుర్తుచేశారు.ఈకార్యక్రమంలో మహేశ్వరం, కందుకూరు మండల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ముఖ్యమంత్రి గారు జువ్వి పోచమ్మ తల్లి తాండకి రోడ్డు వేయండి





తండా కు రోడ్డు వేయించండి అని కోరుతున్న స్కూల్ విద్యార్థులు



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ముఖ్యమంత్రి గారు జువ్వి పోచమ్మ తల్లి తాండ కి రోడ్డు వేయించండి అని స్కూల్ విద్యార్థులు ఏకంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని అడ్రెస్ చేస్తూ వీడియో చేశారు. ఆ వీడియో ఇప్పుడు టీవీలలో సామాజిక మాధ్యమాలలో తెగ వైరల్ అవుతున్నది. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం పిల్లికుంట్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని జువ్వి పోచమ్మ తల్లి తాండ రోడ్డు అధ్వానంగా మారిందని విద్యార్థులు వాపోయారు. స్కూలుకు వెళ్లాల్సిన విద్యార్థులు రోడ్డు మార్గం గుండా వెళ్లలేకపోతున్నారని తాండ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు సైతం సీఎం సార్ మా తాండ కు రోడ్డు వేయించాలి అంటూ కోరుతున్నారు. ప్రజలు అత్యవసరం సమయాల్లో రహదారి గుండా వెళ్లలేమని, వృద్ధులు, గర్భిణీలు, చిన్న పిల్లలు అత్యవసర పరిస్థితుల్లో వైద్య పరీక్షలకు వెళ్లాలన్న ఇబ్బందిగా మారిందంటూ ఆవేదన చెందారు. తక్షణమే రహదారి నిర్మాణం చేపట్టాలనీ తాండ వాసులు, విద్యార్థులు కోరుతున్నారు. స్కూలుకు వెళ్తున్న సమయంలో బురద రోడ్ లో నడుచుకుంటూ వెళుతున్న వీడియోలు సోషల్ మీడియాలో యమ చెక్కర్లు కొడుతున్నాయి.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ అవగాహన కార్యక్రమము





**హైదరాబాద్** సోమవారం అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని హఫీజ్ పేట డివిజన్ పరిధిలో గల కల్లం అంజిరెడ్డి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలోవిద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఆచార్య దాసరి మురళీ మనోహర్ (ఆంగ్ల శాఖాధిపతి, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ) విచ్చేసి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ. యువత అంటేనే ఎనర్జీ, ట్రిగ్గర్ నొక్కిన తరువాత గన్ నుండి దూసుకుపోయే బుల్లెట్ల వంటి వారే యువత అని అన్నారు. వారి ఆలోచనలు మెరుపు వేగం. చేతలలో చురుకుదనం తలుచుకుంటే ఏదైనా చేసి చూపించే సత్తా వారి సొంతం అన్నారు. అందుకనే ఐక్యరాజ్యసమితి వారు ఈ యువ శక్తి ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్యలైన విద్య, ఉపాధి, చట్టపరమైన రక్షణ, సంస్కృతి పట్ల అవగాహన, పౌరసత్వం లాంటి హక్కులపై అవగాహన కల్పించి, వారికి దశ, దిశ నిర్దేశించడానికి 2000వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 12 నాడు ఒక ప్రత్యేకమైన నినాదంతో ఐక్యరాజ్యసమితి ఈ అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారనీ అన్నారు. ఈ సంవత్సరం 'క్లిక్ నుండి పురోగతి వరకు ' అనే నినాదంతో నిర్వహిస్తున్నారని అన్నారు. ఏ దేశ ప్రగతి అయినా, అభివృద్ధి అయినా ఎక్కువగా యువతమీదే ఆధారపడి ఉంటుంది అని తెలిపారు. ప్రపంచంలో అత్యధిక యువ జనాభా కలిగిన దేశాలు ఇండియా, చైనా, ఇండోనేషియా, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, పాకిస్థాన్, నైజీరియా, బ్రెజిల్ మరియు బంగ్లాదేశ్ లాంటి దేశాలు. సమాజంలో రోజురోజుకు సాంకేతికతలో అనేక మార్పులు, అభివృద్ధులు చోటుచేసుకుంటున్నాయి. కానీ, ప్రస్తుత యువత ప్రపంచ స్థాయి సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవడంలో వెనుకంజలో ఉన్నారని దీనికి ప్రధాన కారణం కృషి, పట్టుదల, ఏకాగ్రతలు లోపించడమే అన్నారు. యువత శరీరం క్లాస్ రూంలో ఉంటే, మనసు మాత్రం బయట విహరిస్తూ ఉండటంతో వారి లక్ష్య సాధనలో సఫలీకృతులు కాలేక పోతున్నారు. అంతేకాకుండా నేటి యువత ధూమపానానికి, మద్యపానానికి, మాదక ద్రవ్యాల వినియోగానికి ఆకర్షితులై నైతికతను కోల్పోవడం చేత యువశక్తి అంతా నిర్వీర్యం అవుతుంధని అన్నారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉండాలంటే యువత సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికై చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ నిత్య వ్యాయామం, ధ్యానం, ప్రాణాయామం, యోగా వంటి వాటిని పాటిస్తూ, పౌష్టికాహారాన్ని తీసుకుంటూ, ఒక నిర్దిష్ట లక్ష్యం ఏర్పరచుకొని, ఆ లక్ష్య సాధనకై శరీరము మనసు ఏకం చేసి కృషి, పట్టుదలలతో వారు నిర్దేశించికున్న లక్ష్యాలను చేరుకొనుటకై స్వామి వివేకానంద, %ఏ.పి.జే%. అబ్దుల్ కలాం, నెల్సన్ మండేలా, అరిస్టాటిల్, విల్లీ స్టార్గెల్, ఫ్రెడరిక్ షిల్లర్, నికోలస్ స్పార్క్స్ లాంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని విలువలతో కూడిన గుణాత్మక విద్యను అభ్యసించడంతో పాటు క్రీడలలో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం, దేహ దారుఢ్యం కలిగి, వృత్తి సంబంధిత విషయాలలో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకొని సమాజములో ఉన్న అవకాశాలను అంది పుచ్చుకొని దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. యువత ప్రవర్తన జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, మాతృదేశానికి వన్నె తెచ్చే విధంగా ఉండాలని కోరారు. నేటి యువత ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ మరియు సోషల్ మీడియాకు ఆకర్షితులై సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. కావున అవసరమైన మేరకు వాటిని వినియోగించుకొని సమయాన్ని పొదుపుగా వాడుకోవాలని సూచన చేశారు.

ఇటీవల ముగిసిన ప్యారిస్ ఒలంపిక్స్ లో భారతీయ యువత సత్తా చాటడం చూశాము. అనేక సంవత్సరాల తరువాత భారతీయ యువ క్రికెటర్లు %టి%20 వరల్డ్ కప్పును సాధించడం మనకు గర్వకారణం. ఇదే విధంగా భారతీయ యువత ప్రపంచ వ్యాప్తంగా అనేక రంగాలలో విజయం సాధించడం మనకు ఎంతో స్ఫూర్తి దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఇన్చార్జ్ శ్రీనివాస్, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ధర్మసాగర్, జిల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి డివిజన్ లో వైభవంగా బోనాల పండుగ ఉత్సవాలు

అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి - కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**హైదారాబాద్:** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల బాపునగర్ శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల పండుగను పురస్కరించుకొని నిర్వహించిన బోనాల కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి



కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ. అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అమ్మవారి దీవెనలతో పాడి పంటలతో రైతులు అభివృద్ధి చెందాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వేలాది మంది మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పోతురాజుల నృత్యాలు, యువకుల కేరింతలతో ఉత్సాహభరితంగా, పండుగ వాతావరణంలో బోనాల ఉత్సవం ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో బాపు నగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, రవీందర్, మహేష్ చారీ, రాజు, ప్రభాకర్ రెడ్డి, కృష్ణ, ప్రవీణ్, సాయి, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## ఈదులకుంట చెరువును కబ్జాకోరాల నుండి కాపాడండి

హైడ్రా కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన సిపిఐఎం నాయకులు

**హైదరాబాద్:** ఈదులకుంట చెరువును కబ్జాకోరల నుండి కాపాడాలని కోరుతూ. హైడ్రా కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన సీపీఐ(ఎం) శేరిలింగంపల్లి నాయకులు చల్లా శోభన్ (కార్యదర్శి), కొంగరి కృష్ణ,కె శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, ఖానామేట్ సర్వే నెంబర్ 7 లో ప్రభుత్వ భూమి 6 ఎకరాల 5 గుంటల భూమి ఉంది, 1954, 1955 ఖాస్రా పహాణి నుండి నేటి ధరణి వరకు కూడా రెవిన్యూ రికార్డుల్లో చెరువు, ప్రభుత్వ భూమి అని ఉంది కానీ క్షేత్ర స్థాయిలో చెరువును కబ్జా చేసి మట్టితో పూడ్చారు. తమ్మిడి చెరువు నుండి వచ్చే నాలా ఈదుల కుంట లోకి వస్తుంది కానీ కబ్జాదారులు ఈదుల కుంట లోకి నాలా రాకుండా అక్రమంగా మళ్లించి చెరువులోకి నీళ్లు రాకుండా చేశారు. కానీ వర్షాల వల్ల ఇప్పుడు చెరువు మళ్ళీ నీటితో నిలిచి ఉంది.ఆక్రమణదారులు ఇక్కడ చెరువు లేదు అని బుకాయిస్తూ నిర్మాణ పనులు చేస్తున్నారు. రెవెన్యూ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవటం లేదు. ఈ చెరువు వల్ల హైటెక్ సిటీ, మాదాపూర్ చుట్టుపక్కల భూగర్భ జలాలు పుష్కలంగా ఉండేవని, కానీ కబ్జా వల్ల భూగర్భ జలాలు దెబ్బతింటున్నాయన్నారు. వెంటనే స్పందించి చెరువును, విలువైన సర్కారు స్థలాన్ని కాపాడాలని కోరారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com